35,07,00,000 రూపాయలు మనకు వాగు వాయిదా యిచ్చినట్లయితే ఆ డబ్బు కొంత మన చేతిలో మిగులుతుంది. ప్రజలు ఒప్పుకొని పన్నులు వేసుకొని డబ్బు చెల్లించినట్లయితే 16, 17 కోట్ల రూపాయలు, పన్నులేని 51 కోట్ల 48 లక్షల రూపాయలు ఈ విధంగా రు. 74,37,00,000 ప్రణాళికను నిర్వహించగలుగుతాము అంటే మన చేతిలో 20, 23 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇంకా డబ్బు లేదు. 23 కోట్ల రూపాయలతో 70, 75 కోట్ల రూపాయలు ప్రణాళిక వేసుకుంటున్నాము అనే విషయాన్ని మరచిపోకూడదు అని మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితులలో ప్రణాళిక అంటూ లేనప్పుడు ప్రతి సంవత్సరం actual గా expenditure లో కూడ పెద్ద పొరపాటు జరుగుతున్నది. శాసన సభలో budget pass అయిన తరువాత ఈ మధ్య కాలంలో అనేక supplementary grants వస్తున్నాయి. ఒకవైపు శాసన సభ ఆమోదించిన budget ఖర్చు పెట్టడంలేదు. రెండవవైపున అనేక పద్దులలో అధికంగా ఖర్చు పెడుతున్నారు. Legislative control కూడ రోజు రోజుకు తగ్గిపోతున్నదనే విషయాన్ని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. గత 10 సంవత్సరాల Audit Committee report, Public Accounts Committee reports లో కూడ పదే పదే చెబుతూనే ఉన్నారు. finances పైన శాసన సభ యొక్క బాధ్యత కూడ ప్రభుత్వం విస్మరించకూడదు. Executive యింత తీవ్రమైన, వికరీతమైన అధికారాలు చెలాయించడం ప్రజా స్వామ్యానికి భంగం. ప్రజలయొక్క control లేకుండా పోతుంది, విమర్శ లేకుండా పోతుంది. దుబారా సాగుతూ ఉన్నదనే విమర్శలు కూడ ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవడంలేదు. గత సంవత్సరం audit report చూడండి. మూడు వాల్యూమ్ సంవత్సరాల Public Accounts Committee reports చూడండి. అందులో అనేక అంశాలు స్పష్టంగా వ్రాశారు. నేను చదివాను. వాటిని మనం క్రోడీకరించినట్లయితే గత సంవత్సరంలో ఈ ప్రభుత్వంవారు budget శాసన సభచే నిర్దేశించబడి, శాసన సభచే ఆదేశించబడి, యిదమిద్దంగా item వారీగా, demand వారీగా ఆమోదించిన పద్దులకు భిన్నంగా ఖర్చు పెట్టడం వల్ల 60, 70 కోట్ల రూపాయల వరకు ఖర్చు పెట్టారు. కొన్ని సందర్భాలలో 100 కోట్ల రూపాయల వరకు పోతుంది. Consolidated fund ఉన్నది. Consolidated fund కొన్ని లక్షలుగా ఉన్నది. గవర్నరుగారి fund Consolidated Fund అత్యవసర పరిస్థితులలో లేక రు. 50 వేలకు పైగా లక్షకు పైగా new wokrs వస్తే ఆ new works కొరకు గవర్నరు గారి ఆదేశంతో ప్రభుత్వంవారు తీసుకొని ఖర్చు పెట్టవచ్చు లేక అత్యవసరమైన అనివార్యమైన సందర్భాలలో కొంత డబ్బు ఖర్చు పెట్టడానికి Consolidated Fund ఉన్నది. గవర్నరుగారి చేతులలో ఉన్న ఈ fund ను ప్రత్యేక పంగర్శం వచ్చినప్పుడు ఉపయోగించవలసిందిగా కాకుండా దానికి Act తీసుకవచ్చి కొన్ని లక్షలుగా ఉన్న fund ను రు. 50 లక్షలు, 70 లక్షలు, కోటి, 5 కోట్లు, 10 కోట్లు 20 కోట్ల వరకు ద్వారా పెంచుకుంటూపోయారు దీనివల్ల సాధారణంగా ప్రమిలయిపోయింది అంటే— మన executive heads కూడ ఎప్పుడు డబ్బు అవసరమో అప్పుడు చాపినుంచి రాలుట్టుకోవడంజరుగుతూ ఉన్నది. ఖర్చు పెట్టవలసిన

డబ్బు lapse అవుతూ ఉన్నది. అదికూడ మార్చి ఆఖరిలో lapse అవుతున్నది. అంతకుముందు lapse అయితే ఒకరినొకరు coordinate చేసుకొని ఖర్చుపెట్టే పరిస్థితి కూడ లేకుండా ఆవి ఆఖరులో lapse కావడము. అవి అలా lapse అయ్యే కార్యక్రమం వేరే సాగుతూ ఉంటుంది. మధ్య అవసరాలు వేరే వస్తూ ఉంటాయి. వాటిని మళ్ళీ Consolidated Fund నుంచి తీసుకోవడం కూడ కొన్ని చోట్లలో సాగిపోతున్నది. శాసనసభ యొక్క బాధ్యత ఏమిటి? శాసన సభ చేసే 60, 70 కోట్ల రూపాయల ఖర్చు గురించి మంజూరు గురించి ప్రతి సంవత్సరం యిచ్చి, యిదే 60, 70 కోట్ల రూపాయలు వేరే సంపాదిస్తున్నారుఅంటే— వేరే parallel legislation సాగుతూ ఉన్నది అని వాస్తవంగా ప్రాతి రూపంలో లేకపోవచ్చు. మనయొక్క సిబ్బంది, మనయొక్క ఉద్యోగుల వెనకటి కరుడు గట్టిన సామ్రాజ్యవాద, feudal పద్ధతిలో అలవాటు అయిన పద్ధతుల వలన ప్రజాస్వామ్య వ్యవస్థపైన పునర్నిర్మాణం చేసుకోలేకపోవడంవల్ల, ప్రజాస్వామ్యం యొక్క విలువలను గ్రహించుకొని, దానికి భయపడి, ఆచరణంలో పెట్టే ప్రయత్నం చేయకపోవడం వల్ల, సాచివేతనం వల్ల భూస్వాములకు ఉండే ఈ ఉదారస్వభావంతోనే కానీయండి, పని నడవనీయండి, ఏదైతే ఏమి పోనీయండి, అగతా మనదే. దేశం మనదే. మనదే రాజ్యం, మనమే మంత్రులము. మనమే శాసన సభలో మెజారిటీ అనే ధోరణిలో ప్రజాస్వామ్యం యొక్క విలువలను గుర్తించకపోవడం వల్ల ఈనాడు మన శాసన సభ ఎంత budget మంజూరు చేస్తూ ఉన్నదో, దాదాపు యితరతా్ అంతే budget మనం తీసుకుంటున్నాము అనే విషయాన్ని గుర్తిస్తున్నారా? అది అలా చేయడం పొరపాటు కాదా? ప్రజాస్వామ్యానికి అపచారం కాదా? ఇంక మనం ఎక్కడికి పోతాము? శాసన సభ యొక్క విలువను ఎక్కడ గుర్తిస్తాము అని అడుగుతున్నాను. ఈ పద్ధతులపైన, ఈ విషయాలపైన Audit reports, Public Accounts Committee యిచ్చిన reports చాల బాధ్యతగా పరిశీలించి ఎప్పుడు పడితే అప్పుడు ఎన్నికోట్లు అయినాగాని గవర్నరుగారి అనుమతితో funds తీసుకొనే పద్ధతిని తొలగించి, అది అత్యవసర పరిస్థితులలోనే కొన్ని పరిమితుల వరకే చానిని మిగిలించినట్లయితే శాసనసభ యొక్క విలువ ఉంటుంది. శాసన సభ చేసిన కార్యక్రమాలకు, తీర్మానాలకు పరీక్ష చేయడానికి ఆచరణలో కూడ అవకాశం ఉంటుందని, ప్రభుత్వం ఈ విషయాన్ని తిరిగి పరిశీలన చేయమని మనవి చేస్తున్నాను. ఈ ప్రణాళిక యొక్క పరిస్థితి, ఆర్థిక సంక్షోభం యింత గందరగోళంగా ఉండి ఏ కార్యక్రమాన్ని ఆలోచించడానికి వీలులేని పరిస్థితి ఉన్నప్పుడు, కొన్ని సందర్భాలలో ప్రశ్నలు అడిగేటప్పుడు, call-attention యిచ్చినప్పుడు, లేక యింక ఏదైనా అడిగేటప్పుడు, అడగకముందే మంత్రులు మాకే అభిప్రాయం తడుతూఉన్నది అంటారు. ఏమి లాభం, ఏమి ప్రయోజనం? బ్రహ్మానందరెడ్డిగారితో చెబితే వారు ఏదో సాచివేతగా చెప్పేస్తూ ఉంటారు. కాకపోతే మర్యాదమాటలతో ముద్దుగా మాట్లాడుతూ ఉంటారు. కాని జరిగేది ఏమిటి? ఆచరణలో మనం సాధించుకోవడానికి, ప్రభుత్వాన్ని నిలదీయడానికి శక్తి ఉన్నది. Centre అడ్డం ఉన్నది. డబ్బు లేదు.

ఈ పరిస్థితులలో నేను ఒకటి మనవి చేస్తున్నాను. కాబినెట్ మినిష్టర్స్‌గా వున్నవారు— తుమించాలి, నేను ఇక్కడ కాబినెట్ మినిష్టర్స్ గురించి వారి బాధ్యతల గురించి విమర్శించడంలేదు కాబినెట్ మినిష్టర్స్, ప్రపంచంలో వచ్చిన కాబినెట్ మినిష్టరులు, వారి ప్రవర్తన పరిశీలించిన తరువాత చెబుతున్నాను. కాబినెట్ మినిష్టర్సు ముఖ్యమైన పాలసీమాటర్స్ పైన కేంద్రీకరించి, వనర్లు సంపాదించుకోవడం, దుబారాఖర్చు అపుతున్న వాటిని అరికట్టడం, ఆర్థికవిధానం మంచి పునాదులమీద వేయడం, ఆవిధంగా కార్యక్రమాలు వేయాలిగాని కాబినెట్ మినిష్టరులు కూడా సాధారణ హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు వలె ఆలోచించడం, హెడ్స్ ఆఫ్ చిపార్టుమెంట్సు చేసే కార్యక్రమాలలో వారుకూడా ఒక పార్ట్ అండ్ పార్శిల్ వలె అయిపోవడం, యీవిషయాలు ముఖ్యమంత్రిగారు, లీడర్‌గా వున్నవారు చూచుకుంటారులే అన్నట్లుగా పోవడం—ఇది నేను గమనిస్తున్న విషయం. ప్రతి విషయంలోను చక్ చేసినట్లయితే సెంటరునుంచి డబ్బు వచ్చేని, క్రొత్తగా వనర్లు తెచ్చేది అటుంచి, అసలు బడ్జటులో— ఆచరణలో ఖర్చు పెట్టేది కన్సర్న్డ్ మినిష్టర్స్‌కు తెలియదు. ఎన్ని అశలు ఖర్చు అవుతున్నాయి. ఎంత దుబారా అవుతుంది, మార్చి నెలలో లాప్సెస్ ఎందుకు అవుతున్నాయి, కొన్ని కోట్లు ఎందకు లాప్స్ అవుతున్నాయి అనేది మంత్రిగారికి తెలియదు. కన్సాలిడేటెడ్ ఫండునుంచి కొన్నికోట్ల రూపాయలు అవసరంగా ఎందుకు తెస్తున్నారు? ఈ పాలసీ మాటర్స్ చక్ చేసే పరిస్థితిలో లేరా ఆంచే మినిష్టర్సు బాధ్యత తీసుకున్నట్లు కనిపించడంలేదు, ఒక సెక్రటేరియట్ అయిపోయింది మినిష్ట్రీ. ఎల్. డి. గవర్నమెంటు అని గున్నయ్యగారన్నట్లు అటువంటి ఆర్డరుకూడా ఒక విధంగా వచ్చే అవకాశం వుంటుంది. పొలిటికల్ లెవెలులో పాలసీ మాటర్స్‌లో ఫిన్నాన్షియల్ మాటర్స్‌లో మంత్రులు బాధ్యతగా చక్ చేసినట్లయితే ఒకటి రెండు సంవత్సరాలలో అనర్థాలను కంట్రోలుచేసి, ఉన్న పరిమితులలోనే టోవవ్ చేసే అవకాశాలుంటాయని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఆ దృష్టితో చూడడంలేదు. వెంటనే అట్లా చేయవలసిన అవసరం వుంది. ఎంప్లాయిమెంటు విషయంలో మన ప్లానులు నామకార్థంగా వున్నాయి. సెక్రటరిలు, సిబ్బంది వున్నారు, కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు, డబ్బువస్తూనేవుంది, సాగుతోంది కాని మనం అందులో ఇంటర్ ఫియర్ అయి, క్వాలిటేటివ్ చేంజి తీసుకవచ్చి ఒక కార్యక్రమం సాధించాము. ఒక స్థియరులో ఒక అంతస్తుకు వచ్చాము అని అమలోవడానికి వీలులేదు. అభ్యుదయంఎల్లప్పుడూ జరుగుతూనే వుంటుంది. అది మానవుడు వున్న కాలంనుంచి యీనాటికి మనం చాలా పురోగమించాము. అప్పుడు పది రూపాయలు ఖర్చుచేస్తే ఇప్పుడు కోటి రూపాయలు ఖర్చు చేస్తున్నాము. సైజాం ప్రభుత్వం కూడా ప్యూడలిజం అన్న ఆ ప్రభుత్వం కూడ అభ్యుదయ కార్యక్రమాలు చేసింది. అప్పుడుకూడ వ్యవసాయంలో, విద్యలో అనేక రంగాలలో పనులు సాగాయి. కాంగ్రెసు హయాములోకూడ సాగుతూనేవుంది కాని ఇలాంటి అభ్యుదయమా మనం కొలవవలసింది? క్వాలిటేటివ్ చేంజ్. యీ పునాదులమీద చేసే విషయం గురించి ఏమి అభ్యుదయం సాధించారు? ఏ వర్థతులలో ఏమి సాధించారు? అధాయాలు వస్తున్నాయి. మన స్టేటు గవర్నమెంటుకు ఇప్పు

పది సంవత్సరాలలో ఆదాయం రెట్టింపు అయినది. అయితే, రైతుల పరిస్థితి ఏమిటి? కూలీల పరిస్థితులు ఏమిటి? మధ్యతరగతివారి పరిస్థితి ఏమిటి? వచ్చే లాభాలు ఎక్కడ పంపకం చేశాము? ఏ వర్గాలు లాభపడుతున్నాయి? గ్రామాలలో భూస్వాములు, పట్టణాలలో పెద్దపెద్ద వెట్టుబడిదారులు, మధ్యతరగతి పెట్టుబడిదారులు—అనేకవర్గాలు బయలుదేరాయి. బీదప్రజలకు, మధ్యవర్గాల ప్రజలను వారి జీవితాలను దుర్భరం చేసే పరిస్థితి దిగుజారుతుంటే ఇది డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ వెల్త్ ఎట్లా అవుతుంది డిస్ట్రిబూషన్ అఫ్ వెల్త్ యీ క్విటబుల్ గా, న్యాయబద్ధంగా సాంఘిక న్యాయం కలిగేట్టు మెజర్ మెంట్స్ చేసి యిదంతా చేశామని మంత్రిగారు చెబితే ఒప్పుకుంటాము. కాలేజీలు కట్టించాము, విద్యుచ్ఛక్తి గ్రామాలకి అందించాము అంటే వారుగాకపోయినా, ఏ పార్టీని ప్రభుత్వంలో పెట్టినా, అందరికి సెక్రటరీలను మంత్రులుగా చేసినా గవర్నమెంటు, యీ అభ్యుదయం సాగుతూనే వుంటుంది. దానినిబట్టి కాదు అభ్యుదయమును కొలవవలసింది. దాని విలువలు, లెవెల్స్ వేరే వున్నాయి. దానికి మెజరింగురాడ్ వేరే వుండి. అది గమనించాలి అని మనవి చేస్తున్నాను. గత 10-15 సంవత్సరాలలో ఉద్యోగ వసతులు పెరిగాయని అనుకుంటున్నాము. ఎంతవరకు పెరిగింది? పరిశీలనలో ఒక లక్షా 79 వేల మంది ఉద్యోగులు వున్నారు. 1956 లో. 66 లో 2 లక్షల 21 వేల మంది వున్నారు. పబ్లిక్ సెక్టార్, స్టేటు గవర్నమెంటు ఎంప్లాయీస్ కూడ కలిపి చూచుకుంటే 4 లక్షల 61 వేల మంది 56 లో వుంటే యిప్పుడు 6 లక్షల 56 వేల మంది వున్నారు. ఈ పది సంవత్సరాలలో 6 లక్షల 40 వేల నుంచి 9 లక్షల 10 వేలకు పెరిగింది. పది సంవత్సరాలలో 2 లక్షల 79 వేల మందికి కొత్తగా ఉద్యోగవసతులు ఏర్పాటు చేశాము. ఇవి ప్రభుత్వం యిచ్చిన అంకెలే, ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలో రిజిష్టరులో గత సంవత్సరం-2— 3 సంవత్సరాలుగా స్పిల్ ఓవర్‌గా మిగిలిన ఉద్యోగుల లిస్టు 2 లక్షల 51 వేలు. పది సంవత్సరాలలో 2 లక్షల 79 వేల మందికి ఉద్యోగాలు యిప్పించాము. ఇప్పటికి రెడీగా క్యూలో వున్నవారు 2 లక్షల 51 వేల మంది. ఇంక రానున్న పది సంవత్సరాలవరకు భగవంతుని దయవల్ల కేంద్రప్రభుత్వం అనుగ్రహంవల్ల మనకు వచ్చే వనరులు అట్లాగేవస్తే యీ నాడు క్యూలోవున్న 2 లక్షల 51 వేల మందికి ఉద్యోగాలు యిప్పిస్తాము తప్ప మళ్లా యీ వచ్చే పది సంవత్సరాలలో కొత్తవారికి ఎక్కడా అవకాశంలేదు. ఇది మనకు వున్న అధ్వాన్న పరిస్థితి. ఈ కాంక్రీగ్రాండులో, యీ ఆర్థిక సంక్షోభంలో, ఉన్న నిరుద్యోగ పరిస్థితులలో ఉద్యోగులలో పది పర్సంటు కోత పెట్టుతున్నాము. పది పర్సంటు కోత పెట్టి విరోర్యుగులుగా క్యూలోవున్న లక్షా 20 వేలమంది సైన్యానికి దూరంగా యిలకోక లక్షమందిని కలుపుతున్నారంటే — ఏమిటి యీ కార్యక్రమం? ఇదేనా అభ్యుదయానికి, సోషలిజానికి, ప్రోగ్రెసివ్ పద్ధతులకు మెజరింగ్ రాడ్ అని సోషలిస్టు సిద్ధాంత ఆర్థిక శాస్త్రవేత్త అయిన వి. వి. రాజుగారిని ప్రశ్నిస్తున్నాను. అడ్వాన్స్ మెంటు చేసి జవసామాన్యాన్ని ఆకర్షించి తెచ్చుకొని, ప్రజాస్వామ్య ప్రభుత్వంలో యిట్లా చేస్తున్నామని రాజకీయ ప్రచారము చేయడానికి వీలుగావుంటుంది అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారిని అడుగుతున్నాను.

ఇది రిట్రాగ్రేడ్ స్టెప్. మనం వెనుకకు పోతున్నాము. మనం చేసిన వాగ్దానాలు నిలుపుకోలేదు. మనం చేసిన కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడటం లేదు. దానివల్ల వచ్చే ఫలితాలు సోషలిజాన్ని, ప్రజాసామ్యమును-అభివృద్ధిచేయడానికి ఏ మాత్రం దోహదం చేయలేదు సరికదా యింకా వెనుకకు లాగుతున్నాయి. వచ్చే 5-10 సంవత్సరాలు భయంకరంగా వున్నాయి. కేంద్రప్రభుత్వం, ఇక్కడ యీ ప్రభుత్వం— వీరికివున్న లావాదేవీలు, శక్తిసామార్థ్యాలు, అనుసరించే విధానాలు, ఇకముందు ప్రజలపైన పడే పన్నులభారం —వీటినిబట్టి, వచ్చిన ఆదాయం సరిగా పంపకం చేయకుండా పెట్టుబడిదారులకు, మధ్యదళారీలకు, బ్లాకు మార్కెటీర్సీకు ఉయోగించేటట్లు చేసినట్లయితే యీ దరిద్రం, యీ దౌర్భాగ్యం విపరీతం అయిపోయి, యీ ప్రభుత్వం ప్రజలకు ఏ మాత్రంకూడ సేవచేయకుండా ప్రజల ఎవగింపుకు గురికావలసివుంటుందని మనవి చేస్తున్నాను. ఇది ప్రోగ్రసీవ్ పద్ధతి కాదు. It is time for serious thought. It is time for serious reconsideretion and rethinking. ఇప్పుడు ప్రభుత్వాలు మారడం సమస్య కాదు. ఈ ప్రభుత్వం వెళ్ళి వాన్ కాంగ్రెసు గవర్నమెంటు రాగానే అంతా ఆమాంతంగా మారిపోతుందని వారు, మేముకూడ అనుకోకూడదు. ఏ ప్రభుత్వం వచ్చినా యీ ఫినాన్షియల్ మాటర్సునధిగమించి మెస్మరిజంతో అభ్యుదయం సాధిస్తుందనుకోవడం కూడ పొరపాటు. కనిస్ట్రక్టివ్ యాక్టివిటీస్ చేయాలి. రాడికల్ చేంజస్ చేయాలి. బసవరాజుగారి వంటివారు మైము అవసరం అనవచ్చు గాని మైము అవసరం లేదు. అసలు విషయాన్ని, సత్యాన్ని గ్రహించడానికి, గ్రహించిన సత్యాన్ని ఆచరణలో పెట్టడానికి, పాధించడానికి సంవత్సరాలు కావాలా? మాసాలలో చేయలేమా? మనం ఆడ్రెరెతులో లేమ కాబట్టి పరిస్థితులు మార్చడం తప్ప మరొక మార్గం లేదని మనవి చేస్తున్నాను. భరల విషయం ఒక విషచక్రంవంటిది. జీతాలు పెంచాలి, అందుకోసం వారు పోరాడాలి. పోరాడినప్పుడు లాటీ ఛార్జి, టాప్పవాయువు, ఫైరింగ్ చేసి కొంతమంది చని పోయినతరువాత అప్పుడు విధిలేక పెంచవలసివుంటున్నది. నిర్బంధ విధానం ద్వారా, ప్రభుత్వ దమననీతి ద్వారా కార్మికులకు అవసరమైన కొన్ని లతలు యివ్వకుండా కొన్ని సంవత్సరాలు ఆపగలుగుతామని ఏ మంత్రి అయినా చెప్పగలరా? కాంగ్రెసు పార్టీవారెవరైనా చెబుతారా? కొన్ని రోజులు వాయిదా వేయగలరు. వారిలో క్రోపం, ఉద్రేకము పెచ్చుపెరిగి ప్రభుత్వంచేత వడ్డీతోసహా చెల్లించేటట్లు చేయడం జరుగుతోంది. It is the Law of nature, Law of social development. You cannot escape this. You must take a very constructive and healthy approach towards the working class movement. కార్మికులు సమ్మె నోటీసు యిచ్చారు అంటే వెంటనే మంత్రుల దగ్గరనుంచి ఒక విధమైన అపహ్యం, విరేమి చేస్తారు, ఏమవుతుంది అనుకుంటారు. ఫ్యూడల్ సమాజములో మనం ఇవన్నీ అనుభవించాము కదా, దెబ్బలు తిన్నాము, లాటీ దెబ్బలు తిన్నాము— అలాంటిమనం అధికారంలోకి వచ్చిన తరువాత మిత్రులు పోదరులు లతల కొలది న్యాయమైన పోరాటంలోకి దిగినప్పుడు, వారికి ఆర్థిక సమస్యలున్నాయి, పాంథిక బాధ్యతలున్నాయి, కూడు, గుడ్డ కావాలి.

భార్య పిల్లలు వున్నారు, విద్యా, వైద్య సౌకర్యాలు కావాలి, వారు బాధలు పడుతున్నారు అని వలుమానిచేరియన్, సింపథిటిక్, బ్రదర్లీ యాటిట్యూడ్ తీసుకోకుండా ద్వేషపూరితమైన యాటిట్యూడ్, అధికారపూర్వకమైన యాటిట్యూడ్ తీసుకోవడం వల్ల వాళ్ళకి కొన్ని తుణాలపాటు సంతృప్తికలుగుతుందేమో దెబ్బ తీశాము, లొంగదీశాము, కైలులోవేశాము అని ఆ ఇగోకు సంతృప్తి కలుగుతుందేమో గాని సోషల్‌గా నేరం చేస్తున్నారు, మన్నించరాని, తుమించరాని నేరాలు చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను. ఆ attitude ను మార్చుకోవాలి. Democratic attitude, socialist attitude రావాలి. రాకపోతే రావాలని కోరడం, అది వచ్చేవరకు పోరాడడం మా ధర్మంగా భావించి చెబుతున్నాను. నా ఉపన్యాసం తరువాత ఈ బడ్జెటు తరువాత బ్రహ్మాండమైన radical changes వస్తాయని నేను అనుకోడంలేదు. నేను అదే పనిగా వ్యతిరేకించాలని కాదు. తప్పకుండా అవకాశాలున్నాయి. దేశంలో ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా మనం ఉంటున్నపుడు కాంగ్రెసువారే మంచిగా ఎందుకు ఆలోచించకూడదు? వారిలోనే change ఎందుకు రాకూడదు మార్పులు తెచ్చి పరిపాలన చేయండి. పది సంవత్సరాలు అధికారంలో ఉండడానికి వ్రాసి ఇస్తాము. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని వాటిని మన్నించి డెమాక్రెటిక్, సోషలిస్టు పద్ధతులలో రూపాయికి 10 నయాపైసల లెక్కనైనా ప్రారంభించండి. We will give you a lease for ten years, ఆ విధంగా ఆలోచించకుండా మేము అధికారంలో ఉన్నాము కాబట్టి చలాయిస్తాము అనే ధోరణిలో కార్మికుల గురించి మధ్య తరగతి వారి గురించి వ్యవహరించడం అన్యాయం, తుమించరానిది, డెమాక్రసీలో దానిని విరోధించవలసిన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. Prices పెరిగి పోతున్నాయి. 1938 లో 100 అయితే 1956-57 వచ్చే సరికి 400 అయినది. ఇపుడు 1967-68 లో roughly estimated 1000 అవుతుంది. 1938 లో జీవిత ప్రమాణం, consumer goods అవసరాలు తీసుకుంటే 100 అయితే ఈ నాడు 30 సంవత్సరాలలో వెయ్యి రూపాయిలైనది. దీని ప్రకారం జీతాలు పెంచారా? లేదు, దీని ప్రకారం పెంచ జాలము. అసాధ్యం, ఆ విషయంలో కాంగ్రెసు పార్టీతో మేమూ ఏకీభవిస్తాము. అన్ని రెట్లు పెంచాలని మేము అనడంలేదు. కనీస అవసరాలు తీరడానికైనా పెంచాలి. 40 లక్షలు అవుతుంది. కోటి అవుతుంది—ఈ విధంగా మాట్లాడడం తెలిసి మాట్లాడడం కాదు. ఎంత జీతం పెంచినా తక్కువే అని నేను మనవిచేస్తున్నాను. ఉపాధ్యాయులకు ఎన్. జి. వోలకు ఆర్. టి. సి. వారికి ఇండస్ట్రియల్ కార్మికులకు వారి మెమొరాండాలో కోరిన కోరికలు అన్నింటిని అంగీకరించినా, అంతకు మించి 10% అంగీకరించినా ధరలు పెరుగుదల దృష్ట్యా కనీస న్యాయం అవుతుందే కాని నిజమైన న్యాయం కాదు. అధ్వాన్నమైన పరిస్థితులున్నాయి. కనీస అవసరాలు ఏమిటి అనే దృష్టితో ఆలోచించాలి కాని అధికార ధోరణిలో మాట్లాడడం తగదని మనవి చేస్తున్నాము. మరొక ముఖ్య విషయం ఉన్నది. మీరు పన్నుల విధానం చేపట్టబోతున్నారు Constructive criticism కావాలన్నారు. మంచిదే, పన్నులు

లేకుండా ఎట్లా, సాధ్యమైనంతవరకు ఇవ్వాలా అనవచ్చును. నేను ఒక understanding కు రావడానికి తయారుగా ఉన్నాను ఈ పాలసీని రూపొందించడంలోను, డబ్బు సంపాదించడంలోను, సాధక బాధకాలను ఎదుర్కోవడంలోను ప్రతిపక్షాల సూచనలను గౌరవించి, వారు చెప్పేది కూడా ప్రజలకు సంబంధించిన reflection అని గుర్తించి Co-operative efforts చేసి డబ్బు పొదుపు చేయడానికి పూనుకుంటే మేము సిద్ధమే, ఎంతో దుబారా ఖర్చు జరుగుతోంది. ధరలు పెరగడానికి wasteful expenditure ముఖ్య కారణం. కష్టపడి పండించుకున్న నాడు నూరు రూపాయిలు ఖర్చు చేస్తే, కేంద్ర ప్రభుత్వం ప్రపంచం మొత్తం మీద భిక్షాటన చేసి కోట్లకు కోట్లు తెచ్చి ఇస్తూంటే డిప్యూటీ రిజిస్ట్రార్లు, ఇతర ఉద్యోగులు శాత సొమ్ము మాదిరి తిందాం అనే ధోరణిలో పడ్డారు. ఇది నాదేశం, నాప్రజ, పొదుపుగా ఖర్చుచేసుకోవాలి అనే sense లేకుండా ఉంది. ఇటువంటి wasteful expenditure వల్ల, balanced expenditure కాకపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. తప్పకుండా పన్నులు పెంచవలసిందే — ఏ వర్గాలు మీద పెంచాలి. ఎన్ని కోట్లు రాబట్టుకోవాలి. ఏ ఏ కార్యక్రమాలు వదులుకోవాలి అనేదానిపై I am prepared for constructive rethinking collective efforts కు మేము సిద్ధమే. కాంగ్రెసు పార్టీ కాక మరొక పార్టీ అధికారంలోనికి వచ్చినా పన్నులు వేస్తుంది. అపుడు కాంగ్రెసు వారు ప్రతిపక్షంలో కూర్చుని వ్యతిరేకిస్తారు. సమస్య అది కాదు. దుబారా తగ్గించి క్రమపద్ధతిలో ప్లాన్ వేసుకుని అందుకు డబ్బు సంపాదించడం ఎవరైనా చేయవలసిందే. ఒక పార్టీ విషయం కాదు. ఆ రకమైన ప్రయత్నం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ప్రస్తుతం ఆ pattern లో పాగకుండా అధికారం ఉందికదా అనే ధోరణిలో వ్యవహరించడంవల్లనే ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. ఈ విధమైన సహకారం లేనంతవరకు బలమైన ప్రతిపక్షంగా ఉద్యమం ద్వారా దీనిని గుర్తింపు చేసేవరకు ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని కొద్దిగానైనా అర్థం చేసుకునే కార్యక్రమాలు చేపట్టేవరకు పోరాడడం మా రాజకీయ కర్తవ్యం అవుతుంది దీనిని విస్మరించడం పొరపాటు. భూమి పన్ను విషయంలో యు. పి. లోను పంజాబులోను ఇతర రాష్ట్రాలలోను రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారు. అందులో కూడా రాజకీయాలున్నాయి; financial policies ఉన్నాయి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అంతా చదివారా—అయిదు సంవత్సరాలలో తీసివేస్తాము అన్నారు.

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు:— Progressive step తీసుకుంటున్నారు కదా!

(శ్రీ) కె. లక్ష్మణ్ బాపూజీ:— Phased programme క్రింద—

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు:— ఈ పద్ధతిగా blanket గా పన్నులు వేసే పద్ధతి న్యాయంకాదు.

(శ్రీ) వావిలా గోపాలకృష్ణయ్య :— ఇపుడు రూ. 10 లకు తీసివేసారు. అయిదు సంవత్సరాలు తరువాత మొత్తం తీసివేస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— అయిదు సంవత్సరాల తరువాత ముఖ్య మంత్రిగా ఉండేవారు ఆలోచిస్తారు.

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు :— అప్పుడు ఎవరు ముఖ్యమంత్రిగా ఉంటారో అంతవరకు సాగదీయండి బండి అనే తప్ప మనబాధ్యత అయిదు సంవత్సరాలకే కాదు, పది సంవత్సరాలకు కూడా ఆలోచించాలని ఎందుకు అనుకోకూడదు. ప్రభుత్వంవారు సూచించే విధానాన్ని సంపూర్ణంగా వ్యతిరేకించవలసి ఉంది, భూమిపై income tax వేస్తే ఇబ్బందులున్నాయి, వసూలు చేతకాదు అంటే సులభంగా డబ్బుసంపాదించే పద్ధతి వల్ల న్యాయంజరుగదు. Agriculture income tax graded మొత్తాలపై పది ఎకరాలవరకు మినహాయించి క్రమాను గత పద్ధతిపై వేస్తే——

(శ్రీ) వి. బి. రాజు:— హైదరాబాదులో వేసాముకదా !

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు :— ఇక్కడ ఆచరణలో పెట్టాము, బక లక్ష మాత్రమే వచ్చింది, ఇక ఎప్పటికిరాదు అనుకుంటే ఎట్లా? ఇది కూడా ఇవ్వకుండా చేస్తే మమ్మల్ని తెలులో వేస్తారా? ఇది కూడా లేకుండా ఉంటే మానుకుంటారా? Firmness లేదా, definiteness లేదా? Land tax పునాదులు మార్చుకోవాలి, ప్రజల qualitative thinking లో కూడా మార్పు వచ్చింది. Political అవసరాలను కూడా గుర్తించకపోతే చేసేది ఏమిలేదు, ఇవన్నీ సవివరంగా ఆలోచించి పద్ధతులు మార్చుకోవాలని మనవిచేస్తున్నాను, అది సాధ్యంకాకపోతే, అధ్యక్షా, తమ సహకారంతో శాసనసభలో ప్రభుత్వంచేత ఈ విషయాలు గుర్తింపు చేయడానికి చేయవలసిన ప్రయత్నాలు చేస్తున్నాము, చేస్తూనే ఉంటామని మనవి చేస్తూ తెలుపుతీసుకుంటున్నాను.

(శ్రీ) ఎమ్. భాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. Land revenue income పోయినందు వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు D. A. పెంచినందువల్ల ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో పడ్డ విషయం అందరికి తెలిసినదే, ఈ సంవత్సరం కూడా కొన్ని works చేయవలసి ఉంటుంది. Constructive works పూర్తిగా ఆపడానికి వీలుండదు. కొన్ని taxes వేయవలసి ఉంటుంది. ఇక్కడ ఉన్న వారికి taxes వేయడమే తప్ప మరేమీ తెలియదు అనడం సరియైనది కాదు. కొన్ని పనులు చేయాలంటే ఏపనికి నుండి ఎంత ద్రవ్యం వస్తుందో ఆలోచించవలసి ఉంటుంది. నైజాం గారికి సంబంధించి వచ్చే estate duty నుండి కొన్ని కోట్ల రూపాయి తెవా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వంనుంచి వస్తుందనే ఆశ ఉంటూ వచ్చింది. కాని మొన్న మొన్ననే పార్లమెంటులో యిచ్చిన స్టేటుమెంటును చూస్తే చాలా నిరాశగా వాళ్లికి వాళ్లి సున్నాకి సున్నగా కనిపిస్తున్నది. కనీసం మన బోటు బడ్జెటును పూర్తిచేసుకొనడానికి కొన్ని కోట్లు

వచ్చి కార్యక్రమం సాగడానికి వీలుంటుందని, అవకాశం ఉంటుందని ఆలోచించినారు. నిజాం ఆర్థిక పరిస్థితి చూస్తే మన దేశంలోనే కాకుండా మొత్తం ప్రపంచంలో కూడా 'పెద్ద ధనవంతులలో ఒకరుగా భావించబడిన విషయం అందరికిని తెలిసిన విషయమే. ఆయన దగ్గర ప్రపంచంలో వేరెన్నికగన్న వజ్రాలున్నాయి, బంగారం ఉన్నది, రూపాయలున్నాయనే విషయం చాల మందికి తెలిసిన విషయమే. లేవని కూడా వారు అప్పుడప్పుడు చెప్పిఉన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం యేమీలేదు చాలా బీదవాడిని అని ఒక స్టేటుమెంటు యిచ్చారు. దానిమీద ఒకటా, రెండా యీ విధముగా యెయిడు టు నెజాం అనే ధోరణిలో పంపించినారు. వారి ద్రవ్యం గురించి కొన్ని పుస్తకాలు వ్రాశారు. నేను ఒక యెక్స్‌ట్రాక్టు చదువుతాను.

EXTRACT FROM THE "NIZAM-BRIGGS" VO 1. 1, CHAP. VI, PAGE 116.

"The Nizam's private treasures are considerable. In Jewels he is probably the richest individual in the world. Almost all the finest jewels in India have been gradually collected at Hyderabad, and have fallen into the Nizam's possession, and are considered State property. One uncut diamond alone of 375 carats is valued at thirty lakhs of rupees, and has been mortgaged for half that money.

The Nizam is considered the universal heir of all his subjects. Whenever a person of any noble dies, his property is secured by the officers of Government, and it is only in cases of special indulgence that the Nizam foregoes his claim infavour of the family. In this respect, however, the ruling Nizam is more liberal than his father.

The tenure, too, of all jageers which are granted for the payment of troops is voluntary, though both the command and the jageers are generally conferred upon the son when the father dies."

సామాన్యంగా నైజాము స్టేటులో జాగీర్దారు చనిపోతే కొంతడబ్బు యిస్తేనేగాని కొడుకులకు సక్సెషను తాఖీదు యిస్యూ కాదు. అతనిని కలియడానికి నైజాము దగ్గరకు పోవడానికి నజరానా యిస్తేనేగాని దర్శనం దొరికేది కాదు. ఈ తీరుగా తర తరాలుగా కోట్లకొలది రూపాయలు కలెక్టు అయిన విషయము చాలమందికి తెలిసిన విషయమే.

హిందూ లోపల లెటరు ఇంగ్లండు నుంచి Thomas అనే ఆయన వ్రాసినది చదువుతాను.

"The Observer of May 7 suggests that some of the legendary jewels of the Nizam of Hyderabad may possibly make their way to the Sotheby's Sale Rooms to enrich private collections in the West.

It is possible that this might bring in what is immediately more worthwhile--dollars and sterling but can anyone deny that the private collection of the Nizam is, in many senses, a national heritage. Is it not time that this one-way drain of things of cultural value which commenced a few centuries ago should now stop.

The Government of India with its Customs Organisations are efficient to the point of brutality with regard to Indian citizens suspected of getting away with jewellery in excess of what they are allowed to take abroad. What, then, is this peculiar immunity which the Government offers such collections as those belonging to the Nizam of Hyderabad?"

దీని తరువాత మహాదేవ సింగు అనే ఆయన ఒక లెటరు హిందూలో వ్రాసినారు.

"I agree with Mr. M. Thomas of U. K. who in a letter to you (appearing in your issue of May 13) regarding the Nizam's jewels said that the private collection of the Nizam is in many senses, a national heritage. The Government of India should be very vigilant to prevent the Nizam's jewels from being taken out of the country.

Some of the pieces of the Nizam's jewellery are said to be very rare, and are of historic value. The famous 'Jacob Diamond' supposed to be the third biggest in the world and unique collection of black pearls are supposed to be locked in the safes of the Nizam. The Mughal pieces of jewellery have antique value too. The late Nizam was also supposed to have several pieces of Shahjahani gold, bricks, and abnormal size of brick of pure gold, prepared during the reign of Shahjehan. If all these and others are housed in a museum, it would be worth travelling thousands of miles to have a look at them. May I mention here that the jewellery of the Czars of Russia is displayed in a museum in the Kremlin and the Royal Jewellery of England is displayed in the Tower of London, where thousands of people from far off places go to see them."

అధ్యక్షా! ఇంత పెద్ద ద్రవ్యం ఉన్నది. డబ్బు లేదన్న తరువాత కూడా 70-80 కోట్ల ట్రస్టు క్రియేటు చేసినారు. ఒక పైసా కూడా లేదు, బీదవాడినని చెప్పివచ్చటికి కూడా యింత డబ్బు ఉన్నది. కాబట్టి ఆయన డిక్లేర్ చేసినదాని కంటె కూడా కోట్ల రూపాయలు దొక్కువ ఉన్నట్లు అనిపిస్తున్నది. అంచనాలను బట్టి చూస్తే కేంద్రప్రభుత్వమునకే కాకుండా మన ప్రభుత్వానికి కూడా చాలా డబ్బు భాగంలో వస్తుందని మొదలు నుంచి గట్టి ప్రయత్నం యీ విషయంలో చేస్తున్నది. ఇంతవరకు బయటికి పోయినట్లు రూమర్సు ఉన్నాయి.

టీడరు అనే పేపరులో యీ విధముగా వ్రాసినారు. 6-5-67 తేదీ టీడరు నుంచి చదువుతున్నాను.

"The undeclared wealth of late Nizam, according to our Intelligence Bureau, is trickling away from King Kothi to an unknown destination in Banjara Hills. It is alleged that so far, about one crore of currency notes, 50 quintals of solid yellow metal and over 100 crores worth of jewellery have drained out by a truck. The regular and irregular sentries posted at King Kothi are reported to have been successfully gagged with the bandage of heavy bribing to keep them mum and to continue the midnight drama."

పేపర్సులో వున్న విషయాలు చదివాను. మనరాష్ట్రానికి ఆదాయము వస్తుందనే దృష్టితో మనవిచేస్తున్నాను. ఇక్కడ నుంచి పమిపోయే దానికి వీలులేకుండా దాని కాపాడాలని కోరుతున్నాను. ప్రపంచములో ధనికులలో బాగా పేరువున్న వ్యక్తి నైనాము ఆస్థినుంచి death duty అవి బాగా వసూలు చేసుకోవచ్చునని నా నమ్మకము దాని నుంచి ఎన్నో కార్యక్రమాలను చేసుకోవచ్చు. రిట్రెంచిమెంటు లేకుండా చేసుకోవచ్చు.

ఈమధ్య ఖండసారి ఫ్యాక్టరీ పర్వాటు అయినవి. ఇంకా ఎక్కువ కావాలని ప్రయత్నము చేస్తున్నారు. ధరలు పెరిగినందువల్ల, చెక్కర సప్లై లేనందువల్ల ఖండసారి చక్కెరకు ఆదాయం ఎక్కువగా వస్తున్నది. అటువంటి వాటిపైనఇంకా ఎక్కువగా taxes వేస్తే, మనఅభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు సమకూరుతుంది. ఫైర్టిలైజరు ఫ్యాక్టరీని కోఆపరేటివ్ సెక్టారులో ప్రభుత్వము స్థాపించడానికి ప్రయత్నము చేయడము చాల మంచి విషయము. ఫైర్టిలైజరు మన రాష్ట్రానికి ఎక్కువగా కావలసిన అవసరము అందరకు తెలుసును.

బావుల నేర్పాటు వున్నచోట బోరింగ్ సెట్ను రైతులకు చాల అవసరము. 2, 3 సంవత్సరాల ప్రీమియం deposit కట్టి ఫైరయినచేసి అలసిపోయిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. కొన్ని విషయాలలో డైరెక్టరు చెప్పినా మినిష్టరు చెప్పినా డైనెమైట్సు, డిటనేటర్సు బోరింగ్ సెట్ను దొరకక రైతులు బాధపడుతున్న విషయము తెలుసు. దానికి ప్రత్యేకముగా డబ్బును కేటాయించి బోరింగ్ సెట్టు ఎక్కువచేసే రైతులకు డైనమైట్సు supply చేయడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, మన బడ్జెట్లు రాను రాను ఒక వింత ధోరణిలో ప్రవేశిస్తున్నవి. ఎప్పుడైన ఒక బడ్జెటు మీటింగు వచ్చినదంటే ఈ మధ్య కాలములో అభివృద్ధికి సూచనలు కన్విన్సాయికరా అని బడ్జెటును ఆహ్వానిస్తూ వుంటాము. కాని ఇప్పుడు బడ్జెటు సమావేశము వస్తోందంటే అభివృద్ధికి సూచనలు కాకుండా నెత్తిన ఏమి భారాలు పడుతున్నవో అనే భయముతో రావడము ప్రారంభ మవుతోంది. ఇలాంటి state of affairs ఏర్పడుతోందని, ప్రమాదకర మైన ఆర్థిక సంక్షోభములో ప్రవేశించబోతున్నాము అని ప్రతి పక్షము ఇప్పటికి 4, 5 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సూచనగా చెప్పినది కొన్ని వర్ణాయాలు ఘాటుగా చెప్పాము. దేనికి ఈనాడు భారతదేశములోను, ఆంధ్రదేశములోను ఇంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురిఅయి వస్తున్నాము అనేది ఆలోచించ కుండా దీనికి తగుపైన నిర్ణయాలు తీసుకొనడము అనంభవమని ప్రపంచమంతా చెప్పదలచుకొన్నాను. ముఖ్యమంత్రిగారుకూడ తమ ఉపన్యాసములో ఈ ఆర్థిక సంక్షోభమును దేశము మొత్తము మీద వున్నదానిని, మన ఆంధ్ర రాష్ట్రములో వున్నదానిని పేర్కొన్నారు. లేదని చెప్పడానికి లేదు ఈ దశకు వచ్చిన కారణాలు వారు చెప్పినవి సబబు అయినవి సక్రమమయినవి కావు. ప్రక్కదోవను పట్టించే ఒక మార్గము. సక్రమమైన ఆలోచన లేకపోతే వక్రమైన మూలనలు

చేయనూ లేదు. ప్రభుత్వము ఆ కారణముచేత తగువైన సూచనలు చేయడానికి దాదాపు నిరాకరించినది అని అనుకోవాలి వారు చెప్పిన కారణము ఈనాడువున్న ఆర్థిక సంక్షోభానికి ఒక సంవత్సరముగా మన దేశములో వర్షాభావమువల్ల ఆహార సంక్షోభము ఏర్పడింది. Food Production పడిపోయింది రెండవ కారణము ధరల పెరుగుదలవుంది. Steady rise in prices of essential commodities and raw materials Slackness in industrial activity, Adverse trends in exports. ఒక దానిలో కాదు. సంక్షోభములో వున్నది. తిండి కొరత మాత్రమే వుందని చెప్పుకోడానికి వీలులేదు ధరల పెరుగుదలలో వుందని చెప్పుకోడానికి వీలు లేదు. Industrial production తగ్గిపోయింది. మిగతావన్నీ బాగావున్నవి అని చెప్పుకోడానికి వీలులేదు export మాత్రమే తగ్గినది అని చెప్పడానికి వీలులేదు. అంటే దేశములో వున్న అన్ని ఆర్థిక రంగాలలోను అది production కు సంబంధించిగాని, అది distribution కి సంబంధించిగాని interval, external గాను అన్నింటిలోను తీవ్రమైన ఆర్థిక సంక్షోభములో పడి వున్నాము దీనికి ప్రధాన కారణము గత 10 సంవత్సరాలుగా కమ్యూనిష్టుపార్టీ ప్రతిపారి చబుతున్న కారణమే దీనికి కారణమని తిరిగి చెప్పదలచుకొన్నాను. ఆ కారణాలను ఏమాత్రము తొలగించకపోయినాసరే ఈదేశములో ఆర్థిక సంక్షోభమునుంచి బయట పడలేము. అదిఒక theoritical principle అవి practical గా ప్రపంచములో establish అయిన factor. Theoritical గాను practical గాను establish అయిన ఈ రెండింటిని మనము సత్రమముగా చూడకపోతే ఈనాడు మనలను ఎదుర్కొన్న సంక్షోభము మరింత తీవ్రమై విషమిస్తుంది. కాని అది వెనుకంజ వేస్తుందనే అభిప్రాయం నాకు ఇసుమంతకూడ లేదు. ప్రప్రథమములోనే ప్రభుత్వానికి ఒక warning ఇవ్వదలుచుకొన్నాను. 20 సంవత్సరాల పరిపాలన అనంతరము ఒక సంక్షోభములోకి వచ్చాము. ఈ సంక్షోభము తాత్కాలిక మైనదికాదు ఈ సంక్షోభము సుదీర్ఘమైన వ్యాధితో కూడికొనియున్నది. ఈ వ్యాధినుంచి బయటపడాలిఅంటే మూలకారణాలనుంచి బయటపడితేతప్ప లేక పోతే ఈ వ్యాధి ముదురుతుంది. ముదిరినతరువాత దీనినుంచి సమాజాన్ని కాపాడ్డం అసంభవము. ప్రధాన కారణాలు ఏమిటి? ఈ సంక్షోభానికి (1) భూ సంపత్కరణలు లేనిదే భారతదేశములో ఏమోతాడున అగ్రికల్చరర్ ప్రొడక్షను పెరగదు అనేది ఒక సర్వసామాన్యమైన సిద్ధాంతము. అది కమ్యూనిస్టు సిద్ధాంతముకాదు అధ్యక్షా. ఇది సాధారణముగా ప్రపంచములోనున్న సమాజాన్ని మార్చి అభివృద్ధికి దోహదం చేయాలనే కోరిక కల్గిన ప్రతి ఒక్కరి అభిప్రాయము. ఇది ఒకానొకనాడు కాంగ్రెస్ అంగీకరించిన అభిప్రాయము. అంగీకారము మాటలలో, తిరస్కారము చేతలలో కాంగ్రెస్ వారికి ఒక పాలసీ అయివున్నది. కాబట్టి దీనిని అమలుజరపలేదు. కనుక ఎన్నిప్రాజెక్టులు కట్టినా, ఋణాలకు ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, ఎంత విద్యుత్శక్తిని పెంచినా మనము ఎంత ఖర్చు పెట్టి వస్తువుల్ని తెచ్చి తెజర్పు —ఇవ్వడములేదు అనుకోండి పేరుకు కాగితాలమీద ఖర్చుచూపిస్తాము black market లో కొంటున్నాము. అది వేరు-యిచ్చివప్పటికి agricultural production పెరుగుతుందిఅని ఆశిస్తే ఆ ఆశ తప్పనిసరిగా నిరాశ

అవుతుంది. కమ్యూనిష్టు పార్టీ ఇప్పుడు కాదే 10 సంవత్సరాలుగా చెబుతున్న సూత్రము ఈనాటికిమనము జబ్బుచేసి, అధిమించి తీవ్రమైన దశలో పడిన తరువాత అయినా అర్థము చేసుకోలేకపోతే నేను ప్రభుత్వ బుద్ధికుశలతను ఏమి అనాలో నాకు అర్థముకాలేదు కానివారు మాత్రము ఈ సంక్షోభం నుండి దేశాన్ని బయటపడవేయలేరు వారిచేతకాదు. ఇది అసంభవము "Therefore you will be responsible for whatever convulsions that are going to take place in this country because of this immense economic crisis. అనే విషయాన్ని నేను చెప్పాలి. ఎట్లా production పెరగడములేదు. అనేది తరువాత చెబుతాను. అట్లాగే industrial production; Industrial production ను ఆటంకము పెడుతున్నది సిద్ధాంతరీత్యా ప్రపంచములో అన్ని రంగాలలో కన్పిస్తున్నది. సామ్రాజ్యవాదుల పెట్టుబడి మనదేశములో వున్నంతకాలము, మన దేశములోవున్న పరిశ్రమలన్నింటికి అవసరమైన raw materials విదేశాల నుంచి రావలసినంత కాలము మన దేశములో ఉత్పత్తి అయిన food మీద వచ్చిన లాభాలు, వాటికి అవసరమైన technical know how మనము విదేశాలకు పంపవలసిన దుర్భరి పట్టి సంవత్సరము, సంవత్సరము నూర్ల కోట్ల రూపాయలు ఎగుమతి చేస్తున్నంత కాలము దేశానికి production పెరగదు. తాత్కాలికముగా sport ఎప్పుడైన ఒకసారి కన్పిస్తే పెరుగుతోంది అని తాత్కాలికముగా మోసపోవచ్చు. The finality of the situation to-day is that. Industrial production కు raw materials కొనము విదేశాలకు చూస్తున్నాము. కమ్యూనిష్టుపార్టీ ఏన్నో సార్లు చెప్పింది మంచుల ఫ్యాక్టరీ పెట్టాలన్నా. Dyes factory పెట్టాలన్నా దానికి ప్రధానమైనది. కెమికల్స్, వాటిని produce చేసే దానివి ప్రారంభము చేయాలి. దానిని ప్రారంభము చేయము. ఫలితమునకు అవసరమైన end products కు విదేశాలను చూడవలసివస్తుంది. యున్నప్పుడు మనము foreign exchange crisis లో నుంచి బయట పడతామా అంటే పడలేము అనేది నిశ్చితమైన అభిప్రాయము కాదా. ఆ అభిప్రాయాన్ని ఆనాడు అంగీకరించకపోతే ఈనాడు అంగీకరించక తప్పదా? అయినప్పుడు ఊరికే production పడిపోతుందని చెప్పినంత మాత్రమున లాభములేదు. మన దేశము యొక్క పారిశ్రామిక విధానము విదేశపెట్టుబడితో ముడిపడివున్నంత కాలము ఈనాడు కాదేమరికొన్ని సంవత్సరాల తరువాత అయినా కూడ మన production మన అవసరాలను తీర్చగల్గిన పరిస్థితిలో వుండదనేది వాస్తవము.

ఈ వాస్తవాన్ని గమనించకుండా ఎన్ని ప్లాన్స్ అయినా వేయండి, ఈ వాస్తవాన్ని గమనించకుండా ఎన్ని ప్రాజెక్టులు అయినా అమలు జరపండి. అది ఇంకా కూరుకుపోతుంది తప్ప బైటకు లాగదు. అది అర్థం చేసుకోకుండా ప్రొడక్షన్ పడిపోతున్నదంటే ఎలా? దేనిని అర్థం చేసుకోలేక పోయిన కారణం చేత—ఈనాడు వెలువడుతున్న—ఏ ఆర్థిక వ్యాసము చూసినా భారతదేశము యొక్క ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇతర దేశాలతో ముడి పడివున్నట్లు అర్థం అవుతుంది. మనం బటన్స్ వేసుకోవాలంటే రా మెటీరియల్ బయట నుండి

రావాలి. యుద్ధానికి అవసరమైనది, కన్స్యూమరుకు అవసరమైనది డైరీ బ్యాటరీస్‌కు అవసరమైన రా మెటీరియల్ బైట నుండి రావాలి. మన దేశంలో రా మెటీరియల్ వున్నది. కాని దానిని ఉపయోగించరు. కారణం డైరీ బ్యాటరీస్ పెట్టిన కంపెనీకి రా మెటీరియల్ బయట నుండి తెప్పించుకొంటే వారికి లాభం కాని మన దేశంలో ఉత్పత్తి చేస్తే వారికి లాభం లేదు. నేను ఇంకా ఇతర నిదర్శనాలలోనికి పోను. ఈ రెండు నిదర్శనాలు చాలు మన దేశం ఎట్టి దౌర్భాగ్యస్థితిలో వున్నదో, ఎంతటి దుస్థితిలో వున్నదో తెలియ చెప్పటానికి. కాబట్టి ఈనాడు వున్న క్రైసిస్‌ను సరిగా, సక్రమంగా అంచనా వేసుకొని దానిని తొలగించడానికి తగు పథకాలు వేసుకొంటే తప్ప లేకపోతే మనం తీసుకొనే ఏ చర్య అయినా ఆ క్రైసిస్‌ను అధికమింపచెస్తుంది తప్ప తగ్గించడానికి తోడ్పడదని మనవిచేస్తున్నాను. దాని ఫలితం ఈ నాడు అన్నిటిలో మన ప్రొడక్షన్ స్టాగ్నెట్ అయినది. రెండవ ప్రణాళికలో వున్న సాధించ దలచుకొన్న ఉత్పత్తి మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయి నాల్గవ ప్రణాళిక రెండు సంవత్సరాలకు పూర్తి కావస్తుందనగా కూడా మనం సాధించలేదు. రెండవ ప్రణాళికలో వేశాము.

Those Production targets are yet targets. We have not fulfilled.

రెండవ ప్రణాళికలో మనం సాధించదలచుకొన్న స్టీల్ ప్రొడక్షన్ టార్గెట్స్‌ను ఈనాటికైనా సాధించామో లెక్కలు చూడండి. ఈనాటికి మనం సాధించలేదు. రెండవ ప్రణాళిక అంతానికి మనం చేయదలచుకొన్న కార్యక్రమాన్ని పూర్తిచేయలేదు కాబట్టి మన స్టాగ్నెట్ ఇవాళ ప్రారంభమైనది కాదు. ఇది 4 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. ఆ దశలోనే మనం ఈనాటికీ వున్నాము. దేశం అంతా అట్లాగే వున్నప్పుడు మనం మాత్రం ఎట్లా వుంటాము. దానిలో మనది ఎగ్రికల్చరల్ స్టేట్. దేశం అంతా పురోగమిస్తున్నప్పుడే మనం పురోగమించలేదు. ఆది తిరోగమిస్తున్నప్పుడు మనం పురోగమించగలమా? మన తిరోగమనం ఇంకో త్వరితంగా వున్నదని నా అభిప్రాయం. దానిని ప్రభుత్వ గుర్తుకు తీసుకురావడం నా ధర్మం. మనది ఎగ్రికల్చరల్ స్టేట్ అయినప్పుడు మన ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్ ఎలా వుంది? ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ తీసుకొందాము. వాటిలో మనం చాలా దుర్దశలలో వున్నాము వూహించ డానికి వీలులేని భయంకర పరిస్థితిలో వున్నాము. మనం తిరోముఖ గమనంలో వున్నామని ముఖ్యమంత్రిగారు గమనించకపోవచ్చు. దానికి కారణం మాన్ సూన్సు ఆవి చెప్పవచ్చు. ఈవాడు ఈ సైంటిఫిక్ ఏజ్‌లో వర్షం రాలేదు కాబట్టి సంవత్సరం సంవత్సరం అభివృద్ధి కుంటుపడుతున్నదని చెప్పుకొనే ప్రభుత్వం ఒక భారత ప్రభుత్వం. ఒక్క ఆంధ్ర ప్రభుత్వం తప్ప ప్రపంచంలో ఇంకో ప్రభుత్వం కన్పించదు. 1961-62 సంవత్సరంలో ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ 67 లక్షల టన్నులు. 1964-65 లో అది 75.82 లక్షల టన్నులు అయింది. 1965-66 లో 60.01 లక్షల టన్నులు. 66-67 లో కొంచెం మెరుగువడింది

కాని దానికి మించి ఉత్పత్తి చెయలేదని ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసాలలో చెప్పారు. అంటే 75 కు చేరలేదు. 76 కు అసలు చేరలేదు. 61-62 సంవత్సరం మనం ఉత్పత్తి చేసిన 76 లక్షల టన్నులను ఈ 7 సంవత్సరాల కాలంలో మనం ఎన్నడైనా చేరుకొన్నామా? మరి ఎందుకు చేరుకోలేదు? ఈ మధ్యకాలంలో మనం ప్రాజెక్టులకు పెట్టిన ఖర్చు ఎంత? చెరువులకు పెట్టిన ఖర్చు ఎంత? బావులకు పెట్టిన ఖర్చు ఎంత? సబ్సిడి ఇచ్చింది ఎంత? ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్‌కు తిమ్మారెడ్డిగారు కోరగా కోరగా ఎంతెంత ఖర్చు పెట్టబడింది? ఇన్‌సెక్టిసైడ్స్‌కు అయితేనేమి, ఫెర్టిలైజర్స్‌కు అయితేనేమి, ట్రాక్టర్స్‌కు అయితేనేమి, ఇతరత్రాగా ఇచ్చే అప్పులకు అయితేనేమి ఎంత ఖర్చు పెట్టాము, మరి ఎందుకు ఫలితాలను ఇవ్వలేదు అనే విషయం ఎప్పుడైనా ఆలోచించామా? ఖర్చులకు మించి ఖర్చులు పెడుతుంటే రిటరన్స్ వస్తాయనుకొంటే అది మూర్ఖత్వం అనిపించుకొంటుంది కాని రాజకీయ చాతుర్యం అని కాని, ఆర్థిక నిపుణత్వం అని కాని అనిపించుకోదు. మన పురోగతిని చూడండి. ఎందుకు తరుగుదలవున్నదో ఆలోచించండి. ప్రధానమైన పునాదిలేకపోతే, భూసంస్కరణలకు పునాది లేకపోతే మనం ఎంత కష్టపడినా, ఎంత ఖర్చుపెట్టినా వందలు కోట్లు ఎంత వెదజల్లినా ఈ దేశంలో ఉత్పత్తి అభివృద్ధి మించదు అని కమ్యూనిస్టు పార్టీ చెప్పిన సిద్ధాంతం ఈనాడు ఆచరణలో బుజువు అవుతున్నది. అయినా అది గమనించకుండా కళ్లు మూసుకొని నాగిరెడ్డిగారికి, వారి పార్టీకి పిచ్చిపట్టి భూసంస్కరణ జపం చేస్తున్నారని అంటారు. మాఆట మేము ఆడుకొంటామని అంటే మేము చేసేది ఏమీ లేదమకోండి. వాస్తవాన్ని మీ ముందు పెట్టాము. వాకో ఫాక్ట్ వుంది. ఏ దేశంలో అయినా సరే ప్రధానంగా భారతదేశంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి కాకపోతే దేశంయొక్క పురోభివృద్ధి స్తంభిస్తుంది అని. ఒకసారికాదు, పలుసార్లు నేను సూచించాను. మీ ఇండస్ట్రియల్ ఎక్స్‌పెండిచర్‌ను స్తావుచేసి దానిని విద్యుచ్ఛక్తికి పడేయండి అని చెప్పాను. ఇండస్ట్రియల్ ఎక్స్‌పెన్డిచర్ పేరుతో దోచి ఇస్తున్నాము కాని ఇండస్ట్రీస్‌ను అభివృద్ధిచేయడంలేదు. దానికి అవసరమైన పునాది వుండాలికదా. ఏమిటా పునాది? పవర్. మోస్ట్ ఇంపార్టెంట్ పవర్ ఏమిటి ప్రపంచంలో అంటే విద్యుచ్ఛక్తి. ఈ విద్యుచ్ఛక్తిలో మనం ఎక్కడున్నాము? ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం చూస్తే 4, 5 సంవత్సరాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి కాబోతున్నామనే సూచన కన్పిస్తోంది. నిజమే కాబోలు తెరుకొంటామనుకొన్నాము. 70-71 లో 882 మెగావాట్లు ఉత్పత్తిచేస్తాము, అది కూడా చాలదు కాబట్టి ఇంకా ఎక్కువ ప్లాన్స్ వేసి 70-71 పూర్తి అయ్యేటప్పటికి 1227 మెగావాట్స్ ఉత్పత్తి చేయడానికి అవసరమైన పథకాలను తయారుచేస్తున్నామని చెప్పారు. మనకు పథకాలు వేయడం అలవాటు. ఆచరణలో పూర్తిచేయడం అలవాటులేదు, ఎప్పుడైనా పూర్తిచేశామా? విద్యుచ్ఛక్తికి సంబంధించి మన ప్రోగ్రెస్ చూడండి. మనం మూడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు 292 మెగావాట్లు ఉత్పత్తిచేయగలుతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అంటే మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో ఎక్కడ వున్నాము? 218 మెగావాట్లలో వున్నాము. మన అభివృద్ధి ఈ ఆయిదు

సంవత్సరాలలో ఎంత అంటే దాదాపు 79 మెగావాట్లు. అంటే రెండవ ప్రణాళిక ఆఖరుకు మనం సాధించదలచుకొన్నది మూడవ ప్రణాళిక ఆఖరుకు సాధించాము అనేమాట కూడా వారు తమ బడ్జెటు ప్రతిపాదనలో చేర్చివుంటే వాస్తవం బట్టబయలై వుండేది. రెండవ ప్రణాళికలో సాధించవలసింది మనం మూడవ ప్రణాళికలో సాధించాము. మనము మూడవ ప్రణాళికలో సాధించ దలచుకొన్నది, వాలగవ ప్రణాళికలో సాధించబోయేది ఏమిటి? కనీసం మూడవ ప్రణాళికలో సాధించాలని అనుకొన్నదానిని, నాలుగవ ప్రణాళికలో అయినా సాధించగలమా? మూడవ ప్రణాళికలో సాధిద్దామనుకొన్నదానిని అధిగమించగలమా? నేను సూటిగా మంత్రిగార్ని అడుగుతున్నాను. కనీసం నాలుగవ ప్రణాళికలో అయినా ఆ మొత్తానికి చేరగలమా? గుండెమీద చేయి వేసుకొని చేరగలమని చెప్పగల ప్రభుత్వం నాకు కావాలి. మూడవ ప్రణాళికా కాలంలో ఏమి చెప్పారు? రెండవ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి 880 M.W. ఉత్పత్తి చేయాలని చెప్పారు. మనం achieve చేసినది. 78 M. W. 1966 మార్చి నాటికి మనం 489 M.W. achieve చేయగలమన్నారు. కాని మనం achieve చేసినది 180 M.W. ఈ నాటికి మనకు తరుగు ఎంత ఉన్నది? 671 M.W. మనము generate చేయవలసి ఉండగా, ఈ నాటి స్థితి ఏమిటి? అందుచేత ఉత్పత్తి లేవటువంటి పరిశ్రమలమీద కోత పెట్టండి. అనుకొన్న ఫలితాలు యివ్వని పరిశ్రమలమీద కోత నిర్దాక్షిణ్యంగా పెట్టండి. Operation చేసేటప్పుడు, డాక్టరుకు ధైర్యం ఉండాలి. అప్పుడే patient బతుకుతాడు. ఈ కోతకు అడ్డం వచ్చేవారిని ధైర్యంతో ఎదుర్కోవాలి. నిర్భయంగా ఎదుర్కోవాలి. మీరు అలా చేయలేరు. మీ ఆర్థిక విధానము అంతా ఢిల్లీమీద ఆధారపడి ఉంది. ఆ ఢిల్లీ ఆర్థిక విధానము దివాళా తీసిపోయింది మనలను కూడ దివాళా తీయించాలని చూస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కాక పోవడానికి, ఈవాడు ముఖ్యంగా విద్యుచ్ఛక్తి కొరతే. ఈనాడు మన ఎంత అయితే ఉత్పత్తి చేద్దామని అనుకొన్నామో, దానిని మదరాసువారు ఒక్క మూడవ ప్రణాళికలో ఉత్పత్తి చేశారు. నైవేలీ ప్రాజెక్టు ప్రారంభం చేశారు. అటమిక్ ప్లాంటును పెట్టుకున్నారు. దానిని expand చేయడానికి plans వేసుకొంటున్నారు. మనం వేసిన plans వెనుకకు పోతున్నాయి. ధర్మతేజాను పట్టుకొన్నాము. తాను మునిగేడు మనలను ముంచాడు. మునిగేవాళ్ళనే మనం పట్టుకొంటున్నాము, అది దురదృష్ట వంతమైన అలవాటు. ఈనాడు చాలా యిబ్బందిలో ఉన్నామన్న సంగతిని మరచి పోకూడదు. తగిన plans వేసుకొని, దానిని అమలు పరచడానికి పూనుకోవాలి. ఎవరడ్డగించినా త్రోసి ముందుకు పోవాలి మన అగ్రికల్చరల్ ప్రొడక్షను ఎలాగ ఉందో, విద్యుచ్ఛక్తి ప్రొడక్షను ఎలాగ ఉందో, అలాగే ఇండస్ట్రియల్ ప్రొడక్షను కూడ ఉంది. దాని గురించి వీడవాళ్ళో వచ్చాళ్ళో తెలియకుండా లేదు. పొరబాటు ఎక్కడ ఉందో చూచి, అది మరల జరగకుండా, ఎప్పటికప్పుడు చూచుకోవాలి. అజిన్యాయమైన పద్ధతి మెరైనుడేపెత్ ఫ్యాక్టరీలేదు. మూడవ ప్రణాళికలో మంజూరు అయినది. కొత్తగూడెంలో ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ పెట్టడానికి అది కాస్త గోరఖ్

పూర్ పోయింది. ఇంకో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ పెడతారట. ఎప్పుడు వస్తుందో తెలియదు. ప్లేట్సు అండు వెసల్సు ఫ్యాక్టరీ పెడతారట. వండుకోనే plate రామచంద్రపురంలో ఫ్యాక్టరీ ఏమయిందో మనకు తెలుసు కదా! ఇంకా అండర్ గ్రౌండు కేబుల్సు పెడతారట. ఎందువల్ల మన ప్రభుత్వ యిలా వైఫల్యాలను పొందుతున్నది. Steel plant వస్తుంది, వస్తుంది అన్నారు. ఇంతవరకు రాలేదు. మనం వస్తుందని ఊరుకొంటే, అది యింకో దగ్గరకు పోతుంది. ప్రభుత్వం తన యొక్క అసమర్థతను, ప్రజానీకానికి చెప్పుకోవాలి. మోసపు వాగ్దానాలు మాత్రం చేయడం జరుగుతోంది. మనపరిశ్రమలకు ఇంత అన్యాయం జరుగుతోంది అని చెప్పే హక్కు ప్రతిపక్షానికి లేకపోతే ఎందుకు అసెంబ్లీ అని అడుగుతున్నాను. పరిశ్రమలలో తిరోగమనము. మనము దేనిలో పురోగమనంగా ఉన్నామంటే మన finances అన్ని కేంద్రానికి అప్పగించి, ప్రతి దానికి కేంద్రం మీద ఆధారపడడంలో పురోగమించాము. దాదాపు 250 కోట్లు ఖర్చు పెట్టదలచుకున్నాము. 182 కోట్ల రెవిన్యూ అకౌంటు క్రింద, 40 కోట్లు Capital Account క్రింద ఖర్చు పెట్టదలచుకున్నాము. ఈ ఆదాయం ఎక్కడ నుంచి రావాలి ? కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు షెక్సులమీద గాంట్సు 57 కోట్లు వస్తుంది అనుకోంటే మిగిలిన 112 కోట్లకు కేంద్రం మీదే ఆధారపడి ఉన్నాము పూర్వం ఎవరో ఒకాయన తన గుండెకాయను గుప్తసముద్రాల ఆవతల ఒక పంజరంలో దాచుకొన్నారట. అలాగే మన రాష్ట్రప్రభుత్వం, కేంద్ర దగ్గర దాచుకొన్నది. కేంద్రం పిసికితే, మనప్రాణాలు పోతాయి. దురదష్టవశాత్తు ఆపరిస్థితికి అన్ని రాష్ట్రాలను తీసుకొని రావాలని కేంద్రం ఆలోచన అందుకు అనుగుణంగానే కేంద్ర పథకాలు ఉన్నాయి. రాష్ట్రాలకు రెసిడ్యురీఫవర్ లేకుండా చేయడమే వారి ఆలోచనలోని ఒకభాగం. మనం అడుగు చేయాలంటే కేంద్ర మీద ఆధారపడాలి. మేముచేసే విమర్శలు చెవిటివాని ముందు శంఖు ఊదినట్లుగా ఉంది. రెవెన్యూ account లోమ యితరత్రాను ఖర్చు బ్రహ్మాండంగా పెరుగుతుంది. అప్పులు తీర్చడానికి-అధ్యక్షా, 1958-59 లో మనం తీర్చిన అప్పులు 5 కోట్ల 62 లక్షల రూపాయలు 1961-62 లో 7 కోట్ల 63 లక్షలు-66-67 వచ్చేటప్పటికి 30 కోట్ల 22 లక్షల అప్పులు తీర్చాము. 1967-68 వచ్చేటప్పటికి బడ్జెట్టు ఎస్టిమేటు 28 కోట్లు 30 లక్షల అప్పు తీర్చాలి అంటే అప్పులు తీర్చడానికి ఈ నాడు రెవెన్యూ account పద్దు ప్రధానంగా తయారైంది. దేశంయొక్క బాగోగులకు సంబంధించికాదు. ఆంధ్ర ప్రభుత్వం రానున్న సంవత్సరాలలో చేసినటువంటి బాధ్యతగా గుర్తించింది. దాన్ని తప్పించుకోలేము. ఈనాడు ఆంధ్రప్రదేశమును దుర్భార్గపు పరిస్థితులకు తీసుకువచ్చినతరువాత పురోగతి సాధించ గల్గేటటువంటి కార్యక్రమాలు అమలు జరప గలిగేటటువంటి స్థితిలో ఆంధ్రదేశంలేదు. అదితెచ్చి ఈనాడు ముఖ్యమంత్రిగారు అంటారు పన్నులను వెయ్యడాన్ని మీరంతా ఒప్పుకోవాలి అని. ఆయనచాలా సామాన్యుడు అధ్యక్షా, బాధఅంతా ఆదే. చేసేదేమో గట్టిగా చేస్తాడు. చెప్పేది చాలా మెత్తగా చెపుతాడు. ఒకటి రెండు పన్నులు

చెప్పివెస్తాడు. చెప్పకవేసేపన్నులు కొన్ని తెలియక వేసే టటువంటివి కొన్ని తెలిసి వేసే టటువంటివి కొన్ని ఈపన్నుల నిషయంలో చిత్రంగాను తెలివి తేటలతోను ప్రవర్తిస్తోంది ఈ మంత్రివర్గం. అయ్యయ్యో లేదంటే మేమెట్లాం ఒప్పుకుంటాం. ఆశ్చర్యం. ఈసంవత్సరము వేయచూబుతున్న పన్నులు ఆంధ్ర ప్రజానీకంమీద మీరు ఏసంవత్సరంలోను వేసినట్లుగా కనుపించడంలేదు, ఎన్నో సంవత్సరాలు ఆయింది.

లా అండ్ ఆర్డర్ అయినా బాగుందా అధ్వాన్నా, పురోగతి దానిలోను లేదు. Law and order maintenance అయిన బాగుందా ఎందుకంటే ప్రభుత్వానికి మిగిలిఉండేది Law and order ఏకదా. ఆర్థిక పురోగతి లేనప్పుడు Law and order అయినా చేతుల్లో పెట్టుకు కూర్చోవాలి, అదైనాఉందా అంటే లేదు. ఈ కొద్దికాలంలో నాకు కొన్ని Memorandums వచ్చాయి. అర్థశ్చతక రమైన సంఘటనలు కూడుకున్న memorandums నాకు పంపించిన వారుకూడా ఆంధ్రదేశానికి చిరపరిచితులు అయిన వాళ్ళే పంపించారు. ఇది తుని తాలూకా నుంచి నాకువచ్చిందండి. memorandum మిత్రులుకూడాదీన్ని గురించి కొంచెం వివరంగానే వ్రాశారు. దీనిలో ఏమి వ్రాశారుఅంటే—గ్రామాలమీద కొత్త మందూరు అనేటటువంటి గ్రామంమీద 8-6-67న ఒక gangof people స్వైయగ్న. క్రోబార్సు, కత్తులతో యిళ్ళమీదపడి చాపిచేస్తే దాన్ని గురించి ప్రభుత్వానికి అక్కడిపోలీసు స్టేషన్‌కు రిపోర్టు యిస్తే వాళ్ళందరు గ్రామంవదిలిపెట్టి పోతూవుంటే section of the people చానిమీద విచారణలేదు ఈ రోజుకు. ఏ రాజకీయ శక్తులు ప్రవేశించి సక్రమమైన విచారణ జరుగకుండా చేస్తున్నాయో జాగ్రత్తగా పరిశీలించాలి. గోవాడ నీరీక్షణరావుగారు అందరికి తెలుసు వారు ఒక police station కు ఒక పోలీసువాడిమీద complaint చెయ్యడానికిపోతే నీరీక్షణరావు గార్ని police station లో తన్నవచ్చా? నీరీక్షణరావుగారినే తన్నితే, వారు నన్ను యింకొకరిని మన్నిస్తారనేది ఎక్కడ వుంది. Complaint చెయ్యకపోతే తన్నేటటువంటి దుర్మార్గం ఎప్పుడు నేర్చుకుంది అని అడుగుతున్నాను. అద్దాలు పగిలిపోయెంతగా చేస్తే ఈనాడు విచారణ జరిగిందా లేదా తెలియక ఎన్నాళ్ళు అయింది. Complaint యిచ్చి దిక్కు-మొక్కు-లేకుండా వుంది అని వెడితే అటువంటి దౌర్భాగ్యం జరిగితే సామాన్య మానవుడికి ఏమి ఇరుగుతుంది. నీపై నా విచారించి చెపుతావని అడిగే ధైర్యంతో వెడితే అట్లా జరిగింది. సూళ్ళూరుపేట రైల్వేట్రాక్ మీద కొన్ని శవాలు పడ్డాయి. వారిని రెండురోజుల క్రితం పోలీసులు అరెస్టు చేశారు. శవాలు సూళ్ళూరుపేట రైల్వేట్రాకు మీద పడి వున్నాయి. Police station లో చనిపోయినా మనం ఆలోచించవద్దా! ఇంకొకతను పశ్చిమగోదావరిజిల్లాలో ఒక వ్యక్తి అయ్యా నన్ను తన్నారు అని చెప్పి తమ్ములతో కూడా police station కు పోయాడు. చాలా తీవ్రమైన గాయాలు తగిలినాయి. Complaint యిచ్చిన తర్వాత అతని తమ్ములు మేము ఆస్పత్రికి తీసుకవెళ్ళి చేరుస్తాం అంటే మీరు చేరిస్తే ఎట్లా అని మీరు తీసుకపోవ

డానికి వీలులేదని మేము మా యిష్టం వచ్చినట్లు చేరిపిస్తాంఅన్నారు. Complaint తీసుకున్నారు. మీరు ఎవరిని అడక్కుండా police station లో పెట్టుకుని ఆస్పత్రిలో చేర్చని కారణంచేత మరుసటిరోజు ఉదయం చనిపోయాడా లేదా పోలీసుస్టేషన్‌లో. దిక్కుమొక్కువుందా ఈ రాజ్యంలో. పోలీసు స్టేషన్‌లో జనం చస్తూ వుంటే— ఎన్నో అత్యాచారాలు జరుపుతూ వుంటే ఈనాడు ఈ దేశంలో ఎక్కడో ఏదో జరిగిపోతుందని పేపర్లలో కాకిగోలగా వుంది. కానీ చచ్చిపోతూవుంటే ఆ వార్తలు కూడా మన papers లో పడవు. Police station లో నాకు అన్యాయం జరుగుతుందని చెప్పుకుంటే వినే దిక్కులేక చావ గొట్టకట్టిన దౌర్భాగ్యం ఈనాడు ఆంధ్రదేశంలో police station లో జరుగుతూ వుంటే మా ఆర్థిక సంక్షోభంతో పాటు ఈనాడు ఆంధ్రదేశంలో పోలీసు అత్యాచారాలు అది ఆ పార్టీ మీద జరుగుతున్నటువంటిది కావు-- ఈనాడు మీమందు పెడుతున్నటువంటివి. అని వేరు. Police demands మీద చర్చ జరిగినప్పుడు మా మీద ఏమేమి జరుపుతున్నారా వేరే చెపుతాను. సామాన్య ప్రజల మీద police station లో జరుగుతున్న దుర్మార్గాలను గురించి వివరించక తప్పడం లేదు.

ధరలు పెరిగిపోతున్నాయి. అయినా గవర్నమెంటు రిట్రెంచిమెంటు చెయ్యడం తప్పులేదు, పన్నులు వేస్తాం అంటున్నారు. పన్నులు వేసినా తరువాత కూడా రిట్రెంచిమెంటు అయినా నిలుపుదల చేస్తారా! చెయ్యరు. విద్యుచ్ఛక్తి రేట్లు పెంచారు. ఎందుకని ఖర్చులు పెరిగాయని. విద్యుచ్ఛక్తి రేటు పెంచారు. Retrenchement జరుపుతున్నారు. అట్లాగే ప్రభుత్వంవారు పన్నులు పెంచుతున్నారు. రిట్రెంచిమెంటు అమలుజరుపుతున్నారు. ఇదేమిటి కొత్త సిద్ధాంతము. ధరలు పెరిగాయి కాబట్టి జీతాలు పెంచమంటారు కనుక జీతాలను స్థంబింపచేస్తారట. ఇది ఎక్కడి సిద్ధాంతం. జీతాలు పెంచినదానివల్ల ధరలు పెరిగినాయా? ధరలు పెంచినందువల్ల జీతాలు పెంచారా అని అడుగుతున్నాను. ప్రపంచంలో 18, 19 శతాబ్దం మొదలుకొని పెట్టుబడిదారివర్గం, ప్రభుత్వం ఈ రెండూ కూడా జీతాలు పెంచితే ధరలు పెరుగుతున్నాయి కాబట్టి జీతాలు పెంచడానికి వీలులేదు అంటున్నాయి. ఈనాటి ప్రభుత్వానికి ధరలు ఎందుకు పెరుగుతున్నాయో చెప్పే దమ్ములు లేపుగానీ చిన్న జీతాలు తెచ్చుకునే వాళ్ళను ఈనాడు గురిచేసి ఖూనీ చేస్తున్న విషయం దృష్టిలో పెట్టుకోవాలి. రిట్రెంచిమెంటు ఎవరిని చేస్తున్నారు? పేదవాళ్ళను. మునిసిపల్ workers ను retrench చేస్తున్నారు. మీరు నిజంగా ఆరోగ్యాన్ని కాపాడాలనే దృష్టి ప్రభుత్వానికి వుందా? ఇప్పటికీ మునిసిపాలిటీ workers చాలరు. మీ G.O ల ప్రకారం ఇంతమంది జనం వుంటే ఇంతమంది Muncipal workers వుండాలని వుంది. ఈనాడు ఆ ప్రకారంగా లేరు. అయినా వున్నటువంటి Municipal workers ను వరుసపెట్టి తీసివేస్తున్నారు. గుంతకల్లులో 27 మందిని తీసిపారేశారు. వాళ్ళు సమ్మె నోటీసు యివ్వక ఏమి చేస్తారు? మనందరం హాయిగా చల్లని fans క్రింద కూర్చుని, మెత్తని పరుపుల మీద కూర్చుని జాగ్రత్తగా

ఆలోచించుతున్నాం అనుకోవచ్చు. కడుపు మాడిన వాడికి వచ్చే చిన్న జీత అయినా సరిగా కూడా రానివ్వకుండా చేసేటటువంటి దౌర్భాగ్యపు పని పూనుకున్న దుర్గతి ఏమిగాను, వారు ఎట్లా protest చెయ్యాలి. సమ్మెద్వారా కాక మరొకవిధంగా ఎట్లా అవుతుంది. సమ్మెచేస్తే మీరు anti social element కాబట్టి మీరు సమ్మె చేస్తున్నారు. మేము police పంపిస్తున్నాము అ యాదృచ్ఛికంగాను, అలవాటు ప్రకారంగా మీరు చేస్తారు. అన్ని రంగాలలో ప్రభుత్వం తిరోగమనం పట్టింది. చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో పడిం ఆంధ్రప్రదేశ్. Law and order maintenance సక్రమంగా లేదు. ప్రభుత్ ఉద్యోగస్థులకు సౌకర్యాలు లేవు. కూలీల విషయంలో సక్రమంగా లేదు రైతులకు సౌకర్యాలు సరిగా లేవు. అన్ని విషయాలలోను ఈనాడు ప్రభుత్వ ప్ర - వ్యతిరేక policis అమలు జరుపుతోంది. ప్రజా వ్యతిరేక పద్ధతులు వాటిని అమలు జరుపుతోంది అని వాటిని ప్రభుత్వం దృష్టికి తెచ్చి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివాళా తీసే సమయం చాలా దగ్గరలో ఆసన్నమౌతుందని ఆంధ్రప్రజ నీకానికి ఈ వేదిక ద్వారా హెచ్చరించడం తప్పదని విజ్ఞప్తి చేస్తూ శలవ తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు:— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును నేను సమర్థిస్తున్నాను. మన అందరికీ తెలిసిన విషయమే ఈ సంవత్సరం ప్రధానంగా మన రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి ఏ స్థితిలో వుంద అనే విషయం. అన్నిటికంటే అభినందించవలసిన విషయం ఏమిటంటే ముఖ్యమంత్రిగారు వారి బడ్జెటు ప్రసంగంలో ఏ ఏ విషయాలను కూడా దాచకుండా అరమరికలు లేకుండా వున్న పరిస్థితిని బయట పెడుతూ ఏమేమీ చర్యలు తీసుకోవలసింది విపులంగా మనవి చేశారు. అందుక వారి సాహసోపేతమైన ఉపన్యాసానికి నేను ప్రత్యేకమైన అభినందనల తెలుపుతున్నాను. అధ్యక్షా! గత మూడు పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగిన తరువాత మనం కొన్ని అనుభవాలు నేర్చుకున్నామని చెప్పారు. ఇంత వరక దేశం మొత్తంమీద మనం ప్రణాళికల ద్వారా సాధించిన విజయాలతో పాటు, ఎక్కడెక్కడ మనం shortfall కు గురి అయ్యామా అనేది దృక్పథంలో పెట్టుకున్నప్పుడు మౌలికంగా మన విధానాలలో ఒక తీవ్రమైన మార్పును తీసుకు రావలసిన అవసరం వున్నదా? లేదా? ఉదాహరణకు భూసంస్కరణలు అమలు చేయాలనే అభిప్రాయం వున్నా అందుకు సంబంధించినటువంటి శాసనం శాసన సభలో ప్రవేశపెట్టినప్పుడు ఆనాటినుంచి, ఈనాటివరకు చూచినట్లయితే మన ఆకాంక్షలకు, ఆదిశ్యాశకు, అనుభవాలకి ఉన్నటువంటి తేడా మనకు కనపడు తుంది. వందల వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మనం ప్రాజెక్టుల నిర్మాణం చేసుకున్నప్పుడు అంత డబ్బు ఖర్చుపెట్టిన తరువాత ప్రాజెక్టుల నిర్మాణం జరుగు తున్నప్పుడు ఈ ప్రాజెక్టున పనిచేస్తున్నటువంటి పేద ప్రజానీకం యొక్క స్థితి గతులను మనం అంచనా వేసిన విధంగా ఎంతవరకు మెరుగుపరచ గలిగామా అని అనుకున్నప్పుడు, దురదృష్టవశాత్తు కొత్త class ఒకటి సృష్టించబడింది. అది

contractors class. అట్లాగే అనేక విషయాలలో ఈ సత్యాన్ని మనం చూస్తున్నాం. పీటినుంచి మనం బయటపడడానికి కొన్ని స్పష్టమైన విధానాలను అనుసరించవలసిన అవసరం వున్నదని నేను మనవి చేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ సోషలిస్టు సమాజస్థాపనకు కంకణం కట్టుకున్నది కాబట్టి స్పష్టంగా సోషలిస్టు ఆర్థిక విధానానికి అణుగుణంగా వుండే విధంగా కార్యక్రమాలను రూపొందించుకుని ముందడుగు వేయవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. Schedule Bank లను జాతీయం చేయడంగాని, అట్లాగే యితర కార్యక్రమాలనుగాని ఆలోచించవలసిన అవసరం వుంది. గతంలో ఎన్ని కార్యక్రమాలను, ఎన్ని వేల కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి చేసినప్పటికి వాటియొక్క - ప్రతిపక్షాలు చేసే విమర్శకూడాను - అన్ని కార్యక్రమాలు బాగానే వున్నాయి కాని ఆచరణలో అనుకున్నట్లుగా అమలు జరపడం లేదని వారి యొక్క విమర్శ కూడా. కార్యక్రమాలు బాగుండలేదని వారుకూడా అనలేదు. అందుకని ఈలోపం ఎక్కడ వున్నది? ఏమిటి? అని పరిశీలన చేసేదానికి అనేకసార్లు ఆలోచనలు జరిగినాయి. అసలు మొత్తంగా ప్రభుత్వ యంత్రాంగంలోనే తీవ్రమైనటువంటి మార్పు తీసుకురావాలని ఆలోచన ప్రభుత్వానికి వున్నది. కాని నేను మనవిచేసేది ఏమంటే అటువంటి మార్పు ఎంత త్వరగా తెస్తే అంత మంచిదని నేను మనవిచేస్తున్నాను. Administrative Reform Committee యిచ్చిన సూచనలు, జిల్లాపరిషత్తు చైర్మన్‌లు యిచ్చిన సూచనలు, Collector's conference లో తీసుకున్న సూత్రమైన నిర్ణయాలను దృష్టిపథంలో పెట్టుకుని పొచ్చు డబ్బు ఖర్చు కాకుండా, తక్కువ డబ్బుతో effective administration ప్రసాదించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు ధైర్యంగా, సాహసోపేతంగా త్వరలోనే ఒక విధానాన్ని ప్రకటించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మనం రానురాను కార్యక్రమాలను పొచ్చుచేసుకుంటున్నాం. పొచ్చుచేసుకుంటున్నామంటే డబ్బులో కూడా పొచ్చు ఖర్చు చేసుకుంటున్నామని అర్థం. అయితే పిండి కొలది రొట్టి, అసలు డబ్బులేనిదే, ఆదాయం లేనిదే యివి కావాలి, అని కావాలి అంటే అవి సమకూరవు అనేటటువంటి సత్యం మనకు అందరకు తెలిసిన విషయమే. ఇప్పుడు వున్నటువంటి ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికి కొన్ని పన్నులు వేసేదానికి సూచించారు. మొట్టమొదటి నుంచి కూడాను ఈ భూమిపై శిస్తు యేమాత్రం కూడా వుండకూడదని చెప్పేవాళ్ళతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే ప్రభుత్వానికి యిది సాధ్యం అవుతుందో కాదో నాకు తెలియదు కాని ప్రభుత్వంమటుకు సాహసమైన చర్యను ప్రకటించింది. ఈనాడు భూమి శిస్తును తరాలవారీ పెంచుతూ రూ. 10 లు లోపు శిస్తువున్న పేద రైతాంగానికి శిస్తును రద్దు చేయాలని సంకల్పించడం యిది నిజంగా సాహసోపేతమైన చర్య అని మనవి చేస్తున్నాను. వారు సూచించినట్లు యిది రెండుకోట్ల చిల్లర నష్టం కాదు. యదార్థ లెక్కలను పరిశీలిస్తే, Village Records ను పరిశీలిస్తే joint పట్టాలు విడగొట్టినట్లయితే మన హిందూ వారసత్వ సిద్ధాంతాలననుసరించి అన్నదమ్ముల మధ్య పంపిణీ చేసినట్లయితే అది సుమారు 5 లేక 6 కోట్లు నష్టం వుంటుందని అనడంలో సందేహం లేదు. ఇందుకు నేను ముఖ్యమంత్రిగారిని, Revenue

మంత్రిగారిని అభినందిస్తున్నాను. అధ్యక్షా! దీనితోపాటు పరిపాలనలో మనం ఎక్కడెక్కడైతే దుబారా చేస్తున్నామో వాటి ఖర్చులను తగ్గించుకోవలసిన అవసరం వుందని చెబుతున్నాను. 10 percent cut అందుకు మనం ప్రవేశ పెట్టాం. అధ్యక్షా! సూటిగా నేను ఒక ప్రశ్న వేస్తున్నాను. ఈనాడు సమితుల్లో వున్నటువంటి Laps ను సమితులకు లేకుండా తీసుకోవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. అధ్యక్షులుగాని, Block Development Officers గాని, వారు ప్రయాణం చేసినప్పుడు లేదా motors పెట్టుకున్నప్పుడు వారికి Motor allowance గాని, Motor Cycle allowance సౌకర్యంగాని కలుగజేసి ఈ Laps వల్ల కలిగే వ్యయాన్ని వెంటనే మీరు తొలగించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అట్లాగే గతంలో మనకువున్నటువంటి అనుభవాన్ని బట్టి ఈవేళ మనం లెక్కపెసుకుంటే తేలిందేమిటంటే మనకుకష్టాలు ఎక్కడ జరుగుతున్నాయి. మనం priorities ను fix up చేసుకోవడంలో పొరపాటుచే unproductive schemes మీద ఎక్కువ ఖర్చు పెట్టడంలో మనం కాస్త పొరపాటు చేసాం. అట్లాగే ఫలితానికి రానటువంటి ఈ subsidy schemes వెంటనే రద్దు చేయవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను ఈవిధంగా పరిపాలనా దృక్పథంలో మనం వ్యవహారం చేసుకుని సాహసోపేతంగా ముందుకునడవాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా ! చాలాముఖ్యమైన విషయం. మనకు ఆంధ్ర ప్రదేశ్ యేర్పడింది. అధ్యక్షా ! ఏమిటోగాని మేము మాట్లాడితే ఈ పక్షపాతం కనబడుతున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—'పక్షపాతం' అనే పదాన్ని మీరు మళ్లీవాడకూడదు. Please withdraw it I think he is not seriously using that term

Sri A. Vasudev Rao:—If it is unparliamentary, I will withdraw.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దాని అర్థం "the intention of the Speaker was not to give time " అని వస్తుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ సందర్భాన ప్రత్యేక తెలంగాణా కావాలని పట్టుపట్టిన మీదట తెలంగాణా ప్రజలకు కొద్ది ప్రత్యేకమైన సౌకర్యాలు, guarantees కలుగజేసారు. అప్పటి మన ఆర్థిక మంత్రి అనుకోండి లేక పెద్దలే అనుకోండి gentlemens agreement's కు ఒక దానికి వచ్చారు. ఆ gentlement's agreement లో ఏమని చెప్పారు. తెలంగాణాలో వచ్చే ఆదాయం నయాపైసతో సహా తెలంగాణా అభివృద్ధికే ఖర్చు పెడతామని అంగీకరించారు. Gentlemen'sn agreement లోని relevent portion. తమకు వేను చదివి వినిపిస్తాను.

"The allocation for expenditure within the sources of the State is a matter which falls within the purview of the State and it has been agreed to between the representatives of both the regions that the expenditure of the new State on central and general administration borne proportionately by the two reginos, that is, 2:1 between

Andhra and Telangana, roughly on population basis and the balance of the income from Telangana should be reserved for expenditure in Telangana area."

అధ్యక్షా! ఈ రోజు వరకు ముఖ్యంగా 1956 సంవత్సరం నుండి, 1964 సంవత్సరం వరకు మొత్తం ఆంధ్ర ప్రదేశానికి ఆదాయం. ఒక వెయ్యి 84కోట్ల 79 లక్షలు. ఖర్చు ఒక వెయ్యి 116 కోట్ల 85 లక్షలు. అంటే మొత్తం అదనంగా 32 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అందులో ఆంధ్ర ప్రాంతంలో 89 కోట్ల 98 లక్షలు ఆదాయం వుంటే, 7 వందల 41 కోట్ల 74 లక్షలు ఖర్చు చేయబడింది. అట్లాగే తెలంగాణా ప్రాంతంలో 394 కోట్ల, 81 లక్షలు ఆదాయం వుంటే, 375 కోట్ల 11 లక్షలు మాత్రం ఖర్చు చేయబడింది. అంటే తెలంగాణా ప్రాంతంలో 19 కోట్ల 70 లక్షలు తక్కువ ఖర్చు చేయబడిందన్న మాట. అట్లాగే 1965 సంవత్సరం నుంచి 1967 సంవత్సరం వరకు ఆంధ్ర ఆదాయం 308 కోట్లు 83 లక్షలు వుంటే, 338 కోట్ల 90 లక్షలు ఖర్చు చేయబడింది. అట్లాగే తెలంగాణా ఆదాయం 191 కోట్ల 97 లక్షల రూ.లు. ఖర్చు 180 కోట్ల 89 లక్షలు. దానిని బట్టి తెలంగాణాలో ఒక కోటి రూ.లు. తక్కువ ఖర్చు చెసినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర పరిచేశ్ యేర్పడిన నాటి నుండి ఆంధ్ర ప్రాంతంలో అనుకున్నదానికి మించి 81 కోట్ల రూ లు ఖర్చు చేశారు. ఇది మరొక ఉద్దేశ్యంతో చెప్పడం లేదీని చెబుతున్నాను. అందరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటు పడవలసిన వారమే. తెలంగాణా ప్రాంతంను ఆంధ్ర ప్రాంతంలో సమానంగా అభివృద్ధి చేయాలంటే యిక్కడ వసూలు చేసిన డబ్బు యిక్కడనే వినియోగించాలి. గత సంవత్సరం వరకు తెలంగాణాలో 49 కోట్ల రూ.లు అధనంగా ఖర్చు పెట్టవలసిన అవుసరముంది. మరి ఆ రకంగా ఖర్చు చేయబడలేదు, దాని వలన అభివృద్ధి కుంటుపడుతున్నది. 1956 సం నుండి రాష్ట్రంలో రెండు మెడికల్ కాలేజీలు యేర్పాటు చేశారు. అందు ఒకటి కూడా తెలంగాణాలో యేర్పాటు చేయబడలేదు. ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా head quarters hospitals లో Beds 501 వుంటే, తెలంగాణాలో 170 మాత్రమే వున్నవి. సౌకర్యములు పొందడంలో వెనకబడి వున్నారు. ఖర్చు చేయవలసిన డబ్బు ఖర్చు చేయడం లేదు. Rural electrification విషయంలో చూస్తే ఆంధ్ర ప్రాంతంలో 4 గ్రామాలలో విద్యుచ్ఛక్తి వుంటే యిక్కడ ఒక్క గ్రామంలో వున్నది. ఆంధ్ర ప్రాంతంలో వున్న teaching pattnre యిక్కడ కూడా అమలు చేసినపుడే standard పెరుగగలదని యిదివరకు చెప్పడం జరిగింది. ఆహార సంక్షోభం వున్నందువలన అనేక పెద్ద ప్రాజెక్టులకు నిర్మించడం జరిగింది. వీటిక్రింద యెక్కువ భూమి సాగులోనికి వచ్చుటకు యిదివరలో అనేక సూచనలు చేయడమైనది. ప్రతి 5 ఎకరాలకు ఒక మోతాదిని త్రవ్వించేందుకు ప్రభుత్వం పూనుకోవాలి. Subsidy యివ్వనవసరం లేదు. భూమిలోని జలాలను మోటార్ల ద్వారా తీయించి సప్లయి చేయాలి. దానికి గాను betterment tax మాదిరిగా వసూలు చేయాలని మనవి చేస్తున్నాను. అలాంటిది 10, 20 సం.లలో వసూలు చేయాలని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో యెక్కువ ధనం ఖర్చు చేయా

లని కోరుతున్నాను. ఈ అవకాశం కలుగజేసినందుకు అధ్యక్షుల వారికి హృదయ పూర్వక నమస్కారములందజేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. కృష్ణమూర్తి (హుజూర్‌నగర్) :—అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్టులో క్రొత్త ఛానమేమీ లేదు. Interim Budget ప్రవేశ పెట్టి నపుడు క్రొత్త పన్నులేమీ ప్రవేశ పెట్టడం లేదనంటూ land revenue, stamp dutyలు పెంచడం చాలా విషాదకరమైన విషయం. క్రొత్త పన్నులు విధించినప్పటికీ క్రొత్త కార్యక్రమాలేమీ చేపట్టినట్లుగా లేదు. ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో గాని వ్యవసాయ రంగంలోగాని క్రొత్త క్రొత్త కార్యక్రమాలు చేపట్టి యుండలేదు. మద్రాసు ప్రభుత్వం 8 కోట్ల రూ.ల లోటు బడ్జెట్టు ప్రవేశ పెడితే మన ప్రభుత్వం 18 కోట్ల రూ లలోటు బడ్జెటు ప్రవేశ పెట్టింది. 15 సంవత్సరముల ప్రణాళికా కాలంలో ఆహార సమస్యను పరిష్కరించ లేక పోయాము. రైతులకు యే మాత్రం సదుపాయాలు కలుగచేయలేదు. ప్రారంభించిన ప్రాజెక్టులు పూర్తికానందున వాటి ప్రయోజనం రైతులకు లేకుండా పోయింది. ప్రభుత్వం రైతుల గురించి కృషి చేస్తున్నది గాని రైతులు మాత్రం శ్రద్ధ వహించడం లేదని ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో చెప్పడం జరిగింది. రైతులు కనుక శ్రద్ధ వహించని పక్షంలో ధాన్యం యితర రాష్ట్రాలకు పంపించే వీలుండదు. కాని ఈ రోజు యితర రాష్ట్రాలకు తగినంత పంపించడం జరుగు తున్నది. ప్రభుత్వ సహాయం లేనప్పటికీ, రైతులు స్వశక్తిపై ఆధారపడి, కృషి చేస్తూ ఆహారోత్పత్తికి సర్వశక్తులా కృషి చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్టును పరిశీలన చేసినచో, అధిక ధరలను అరికట్టలేని పరిస్థితిలోనున్నట్లు తెలుస్తున్నది. ఇది ధరలను తగ్గించే బడ్జెట్టు మాత్రం కాదని మనవి చేస్తున్నాను. మనం ఆశించినంతగా యీ బడ్జెట్ యే కార్యక్రమానికైనా తోడ్పడుతున్నదా అని అడుగుతున్నాను. సాధారణ మానవునికి యీ బడ్జెట్ ఒక గొడ్డలిపెట్టు లాంటిది. సుప్రీమ్ కోర్టు తీర్పును చిన్న చూపు చూస్తూ, మరల దానిని ప్రవేశ పెట్టుటకు చూస్తున్నదంటే అది రైతులకు చాలా విపాచకరమైన విషయమని చెబుతున్నాను. మనకు తగిన రీతిగా బడ్జెను రూపొందించుకోవాలి. కాని తలకుమించిన విధంగా రూపొందించుకుంటే మన ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని అనుకోవడం చాలా పొరపాటు అవుతుంది. బడ్జెట్‌ను రూపొందించేప్పుడు మన అవసరాలను దృష్టిలో వుంచుకోవాలి. పన్నులు పెంచారు, రిక్రూటింగు మెంటు అమలుపరుస్తున్నారు. రూపాయి విలువ తగ్గిందని, వర్షాలు లేనందువలననీ ముఖ్యమంత్రిగారు దీనికి అనేక సాకులు చెప్పడం జరుగుతున్నది. ప్రభుత్వ విధానాలలో దుబారా ఎంత జరుగుతున్నదో పరిశీలించాలి. 20 సంవత్సరముల కాంగ్రెసు పాలనలో సమృద్ధిగా తిండి లభించగలదని ప్రజలు భావించారు. ఇప్పుడు సాధారణ మానవునికి కావలసిన రేషన్ కూడ సప్లయి చేయలేని పరిస్థితిలోవుంది ప్రభుత్వం. ప్రతి సంవత్సరం జరుగుతున్న అగ్నిప్రమాదాల కారణంగా ప్రతి తాలూకాకు ఒక fire station పెట్టాలని మనవిచేస్తున్నాను. ఇళ్లు కాలిపోయిన వారికి చ్చే 50 రూ. లకు 50 ఎదుర్లుకూడా దొరకవని మనవిచేస్తున్నాను. వారికి

loan యిస్తే permanent గా వుండేట్లు కట్టుకొనుటకు అవకాశముంటుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మనము ఈ వ్యవసాయ రంగానికి ఈ Budget లో ఇచ్చినటువంటిది చాలా తక్కువ. మరి, గత మూడు ప్రణాళికలలో వ్యవసాయానికి ఎక్కువ ప్రధాన్యత ఇవ్వలేదు సరికదా కనీసం ఈ నాల్గవ ప్రణాళికలో నైనా ఎక్కువ ప్రధాన్యత వస్తుందని ఆశించాము. కాని అనుకొన్నంత ప్రాధాన్యత వ్యవసాయ నికి ఇవ్వలేదు. కారణం ఏమిటో తెలియదు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకంగా కావలసినటువంటిది వంశధార. దీని విషయం బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం చాలా ఆశ్చర్యమైన విషయం. మరి అందరికి కావలసినటువంటి ఉక్కు కార్మాగారం విషయంలోకూడా ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపించలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు తగినటువంటి శ్రద్ధతీసుకోలేదని నేను అడుగుతున్నాను. మన ప్రక్కన ఉన్నటువంటి మద్రాసువాళ్ళు మనమీద కక్షవహించి, ఏ విధంగానైనా నేలం దగ్గర ఉక్కు ఫ్యాక్టరీ తెచ్చుకోవాలని అనుకొంటున్నారు. అవసరమైతే మంత్రివర్గము రాజీనామాచేసి సంపాదించుకుంటామని చెప్పుతున్నారు. కాని మన ప్రభుత్వము ఈ విషయంలో తగిన శ్రద్ధ చూపలేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తగినంత శ్రద్ధ చూపిస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాత హరిజనులను గురించి మరి కాంగ్రెసు పరిపాలనకు వచ్చినప్పటినుంచి, వారికి ఇళ్లు కట్టిస్తామని అంటున్నారు. మరి హరిజనులకు కాంగ్రెసు ప్రభుత్వము ఎన్ని ఇళ్లు కట్టించినారో తెలియదు. అదే విధంగా బంజరు భూములు పంపకం చేస్తామని అన్నారు. నేటి వరకు బంజరు భూముల పంపకం విషయంలో ఎటువంటి కార్యక్రమాలూ ఈ ప్రభుత్వము తలపెట్టలేదు. కనుక ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని చాలా తొందరగా వారికి బంజరు భూముల పంపకము చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత శ్రీకాకుళం జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా చాలా గ్రామాలకు లేదు. మరి ప్రభుత్వము ఏమో మూడవ ప్రణాళికలో కొన్ని గ్రామాలకు చేశాము, నాల్గవ ప్రణాళికలో ఇంచుమించు రాష్ట్ర మొత్తంగా అధిక సంఖ్యగల గ్రామాలన్నిటికి చేస్తామని ప్రభుత్వము ఇంతకు ముందు చెప్పి ఉన్నది. కాని, ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో చాలా గ్రామాలకు విద్యుచ్ఛక్తి లేదు. ఇప్పుడు మేము అడిగితే, ఏమంటారంటే, street lights కు provision లేదు, పదో agricultural purposes గురించి మాత్రం, అదైనా ఎక్కువ వ్యవసాయికంగా అభివృద్ధి ఉంటే ఇస్తాము, మరి street lights కు provision లేదు అని అంటున్నారు. కాని ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో విద్యుచ్ఛక్తి లేకుండా చాలా గ్రామాలు వెనుకబడి ఉన్నాయి. కనుక శ్రీకాకుళం జిల్లాలో చాలా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకరు గారికి ధన్యవాదాలు అర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ జి. సత్యనారాయణ (తణుకు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Budget ను నేను హృదయపూర్వకంగా సమర్థిస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. 16 కోట్లు, 39 లక్షలు లోటు బడ్జెట్

సూచించబడింది. దీనిని భర్తీ చేయడానికిగాను, Stamp Act, Land revenue తరువాత stringent collections, prohibition, ఇవన్నీ తీసుకోబడినాయి. Stamp Act విషయంలోకూడా నేను మాట్లాడినాను. ఏదైతే Hyderabad Land Tenancy Act నుంచి Section 47 తీసివేయాలని మేమందరు కోరుతున్నామో అది తీసివేయనంతవరకు రైతాంగానికి ఎప్పటికికూడా న్యాయం కలగడానికి వీలులేదు. కాని ఈరోజున, ఎక్కోబేగారు ఇచ్చిన ruling ప్రకారం open registrations కావడానికి వీలులేదు కాని ఈవేళ జరుగుతున్నాయి. కాని ఎప్పుడైతే Section 47 తీసివేయడం జరుగుతుందో, ఈ open registrations valid కానటువంటివికూడా జరుగుతున్నాయో, అవి Stamp Act ప్రకారం, Section 47 తీసివేసిన తరువాత, ఈ open registrations అన్నిటికూడా valid చేయాలని మాత్రం కోరుతున్నాను. అలాగు లేని పక్షమున ఈవేళ ఈ రైతాంగం రూపాయలు ఖర్చుపెట్టుకొంటూ registration చేసుకొంటూ ఉన్నారో ఆదంతాకూడా వృధా అయిపోవడానికి అవకాశం ఉన్నదని మాత్రం వినవి చేస్తున్నాను. Land revenue విషయంలోకూడా 10 రూపాయలు మెట్ట పొలాలకు తగ్గించడం జరిగింది. ఇది, మెట్ట, మాగాణి అనే భేదం లేకుండా, మెట్టకు, మాగాణికికూడా అందరికీ అనువర్తించేటట్లయితే, coin స్వరూపములో కాకుండా, land స్వరూపములో చేసేటట్లయితే చాలా బాగుంటుందని నా అభిప్రాయము. ఈ రోజు అధికోత్పత్తి చేసుకోనంతవరకు ఎప్పటికికూడా ఈ లోటు Budget ఉండేడానికి అవకాశం ఉన్నది. దీని విషయంలోకూడా సరిగా లేకుండా, ఆలాగే కేంద్రంయొక్క ఉదాసీన్యంవల్ల లోటు బడ్జెట్ ఉన్నదని చెప్పుకోవడం జరుగుతున్నది. కాని ఎప్పుడైతే అధికోత్పత్తి జరుగుతుందో అప్పుడు ఇది ఉండడానికి ఆస్కారం లేదు. ఈవేళ రైతాంగం అధికోత్పత్తి చేయాలంటె, రైతాంగంయొక్క జీవితానికి భద్రత ఉండవలసిన అవసరం ఉన్నది. ఈవేళ కోటీశ్వరుని car కు insurance scheme ఉన్నది గాని రైతు పండించేటటువంటి crop కు మాత్రం insurance scheme లేదు. ఈవేళ కోడిదూడ చచ్చిపోతే, వెయ్యి రూపాయలు, 1500 రూపాయలు నష్టం జరుగుతుంది రైతాంగానికి. ఆలాగె crop insurance scheme రానంత వరకు రైతాంగం జీవితానికి భద్రత ఉండడానికి వీలులేదు. ఎప్పటికికూడా ఇదే ఉంటుంది. ఆలాగె ఈరోజు శిస్తు విధానం చూచినట్లయితే, అది ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం పెట్టినటువంటి విధానం అది. ఈరోజు పంట రావడంతోటే శిస్తు వసూలు చేయబడుతున్నది. కాని పంట రావడంతోటే రైతాంగం పంటకు ధరలు తక్కువగా ఉంటాయి. కనుక తప్పనిసరిగా లేనివాడు market కు వెళ్ళి అమ్ముకోవలసిన పరిస్థితి బలవంతంగా వస్తున్నది, ఈ శిస్తు కొరకు. అందువలన, ఈ శిస్తు విధానం మార్చివేసి పంట వచ్చిన 4, 5 నెలల తరువాత శిస్తు వసూలు చేస్తే చాలా బాగుంటుందని నేను అనుకొంటున్నాను. ఆ విధంగా చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎప్పటివరకు ఆయితే రైతాంగం పండించే పంటకు fair prices ఉండవో, చాలా మంచి ధరలు ఉండవో, అంతవరకు రైతుకు ఎప్పటికికూడా incentive ఉండదు. కనుక అదికూడా ఉండాలి,

ఈరోజున ప్రతివారు tractors కావాలి, అది కావాలి, ఇది కావాలి అని అంటారు. కనుక రైతాంగములో, మధ్య తరగతి రైతాంగము, చాలా చిన్న తరగతి రైతాంగము ఎక్కువగా ఉంటున్నారు. వీరికి గనుక మరనాగళ్లు supply చేయకుండా పోతే, intensive cultivation జరగదు. ముఖ్యంగా అధికోత్పత్తికి intensive cultivation పెట్టుకోవలసియుంటుంది గాని extensive cultivation కాదు. Extensive cultivaiion తో అధికోత్పత్తి అవుతుందని అనుకొంటే అది పొరబాటు. కనుక మరనాగళ్లు రైతాంగానికి supply చేయ వలసిన అవసరము ఉన్నది. ఈ రోజు రైతాంగం వంట market కు వెళ్లే పశువులో వ్యాపారస్తులు ధర్మం అనే పేరుతో అక్రమంగా వసూలు చేస్తున్నారు. ఇది అక్రమం అనేది ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇది తప్పకుండా పోయేలట్లు చేయాలి. ఈరోజు నాగార్జున సాగర్ ప్రాజెక్టును నిజంగా కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవలసిన అవసరమున్నది. అలా చేస్తే, మనకు చాలా అవకాశము ఉన్నది. కాని ఈ నాగార్జునసాగర్ గురించి 4, 5 రోజుల క్రిందట మహారాష్ట్ర ప్రభుత్వంవారు ఒక అభ్యంతరం లేవదీశారు. నిజంగా అది గనుక వచ్చే పశువులో మా ఖమ్మం జిల్లాలో మున్నేరు నదికి తూర్పుదిశకు ఎప్పుడుకూడా రావడానికి వీలులేదు. కనుక నేను కోరేది, ఒకవేళ ఏదైనా ఆటంకము కలిగే పశువులో గోలపాడు గ్రామంవద్ద Balance Reservoir మున్నేరు నదికి కట్టే పశువులో నైరా ప్రాజెక్టు వద్ద second crop రావడానికి అవకాశం ఉంటుంది. అలాగు 10, 15 వేల ఎకరాలు అదనంగా సాగుబడి కావడానికి అవకాశం ఉన్నది. అది నేను కోరుతున్నాను. ఈరోజు మన విద్యావిధానం చూచుకొంటే, మన ప్రక్కన ఉన్న పాకిస్తాన్ దేశంలో 8 వేల మంది విద్యార్థులకు science లో వాళ్లు training ఇస్తున్నారు. కాని మనము ఇంగ్లీషు ఉండాలా, తెలుగు ఉండాలా అనే సమస్యలో ఉంటున్నాము. ఈరోజు దేశ భద్రత దృష్ట్యా science విద్యార్థులకు science లో training ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వమువారు ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత ఈవేళ procurement విషయంలో రైతాంగానికి రెండు రకాలు అభ్యంతరాలు ఉన్నాయి. ఒకటి, ఈరోజు stocks ను తాళిద్దారు వెళ్లి cease చేసి తాళాలు వేస్తున్నారు. ఆ విషయంలో రైతాంగం ఎంతో మంది complaint చేస్తున్నారు. ఏమని అంటే మాకు అప్పులు విషయంలోగాని, అప్పులు తీర్చే విషయంలోగాని, అలాగే జీతగాళ్లకు ఇచ్చే విషయంలోగాని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోకుండా ప్రభుత్వంవారు cease చేస్తున్నారని అంటున్నారు. కనుక నేను కోరేది, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని చేయ వలసిన అవసరమున్నదని అలాగె within the district లో కూడా ప్రతిచోట లియ్యము తీసుకొని వెళ్లుతూ ఉంటే, ఏదో అభ్యంతరం తెలియపరుస్తున్నారని complaints ఉన్నాయి. Within the district లో అలాంటి check ఉండ కూడదు. ఎక్కడో borders లో అలాంటివి ఉండాలిగాని within the district ఉంటే రైతాంగం ఎన్నో కష్టాలు పడవలసివస్తుంది. కనుక ప్రభుత్వంవారు ఈ విషయంలో సక్రమమైన చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను. పంచదార

విషయం గురించి బడ్జెట్‌లో ఏమి చెప్పారంటే, 12081 టన్నుల నుంచి 7500 టన్నులకు దిగిపోయిందన్నారు. ఈ పంచదార కిలోగ్రాము 1–50 వరకు కూడా అమ్ముతున్నది. కనుక ఈ విషయంలో ప్రభుత్వము తగు చర్య తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ధరలు తగ్గింపు విషయంలో నేను పోయిన అసెంబ్లీలో కూడా చెప్పాను, Bank loans తీసివేయాలని అది తీసివేసినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. నేను ఇంకా కోరేది, ఈవేళ district centres లోనే Super Bazars, fair price shops పెడుతున్నారు. తాలూకా level లో కూడా పెట్టవలసిన అవసరము ఉన్నదని లేకపోయినట్లయితే, తాలూకాలలో ఉండే ప్రజానీకానికి చాలా కష్టము. వారు district centres కు వచ్చి కొనుక్కోవడానికి అవకాశంఉండదు. కనుక తాలూకా level లో కూడా ఇవి పెట్టాలని కోరుతున్నాను. Budget లోఇంకాఏమిచెప్పారంటే,అవసరమైనవస్తువుల విషయంలో ఈ ప్రభుత్వమే trade జరిపి చేస్తారనేటటువంటిది ఒకటి ఉన్నది. కాని అనుభవం దృష్టిలో ప్రజానీకానికి తక్కువ ధరలకు అందేట్లు చేయాలి. సాంఘిక సంస్కరణ విషయంలో డబ్బు ఎక్కువగా ఇచ్చినందువల్లనే untorchability పోవాలదు. Let the Government declare that preference will be given to those who marry the untouchables వర్ణాంతర వివాహాలకు ప్రభుత్వం ప్రాధాన్యత యిచ్చువంత వరకు అస్పృశ్యత పోదు. I request all the members of the House to remove from their names the words like Chowdary etc. పరిశ్రమ విషయంలో—విశాఖ పట్టణంలో ఉక్కు కర్మాగారం రావడానికి ప్రభుశ్వం శ్రద్ధ వహించి కృషి చేయాలి. ఇల్లెందు నియోజక వర్గంలో బయ్యారం వద్ద అన్నింటికి కావలసిన big Iron factory రావడానికి అవకాశం ఉన్నది ఇదివరకు లైసెన్సు కొరకు పాడ్నా యిక్ కంపెనీవారు అప్లికేషన్ పెట్టి యున్నారు. ఇంతవరకు అక్కడ raw material ఉన్నది. బయ్యారంవద్ద తప్పకుండ యిప్పించాలని కోరుతున్నాను.

Electricity—ఆంధ్రప్రదేశ్‌లో 27286 గ్రామాలు ఉంటే 6024 గ్రామాలకు మాత్రమే ఇస్తున్నారు. విద్యుచ్ఛక్తి పూర్తిగా గ్రామాలకు వచ్చినప్పుడే పరిపూర్ణంగా అభివృద్ధి జరుగుతుంది. పారిశ్రామికోత్పత్తి కూడ అధికంగా జరుగుతుంది. మద్రాసు బాగా పురోగమిస్తోంది. మనంకూడ బాగా అభివృద్ధి చేసుకోవాలి.

జీవిత బీమాగురించి వున్నది. జాయింట్ పాలసీ సిస్టమ్ అనులు పెట్టక పోతే స్త్రీలకు ఆ benefit రాకుండ పోతుంది. జాయింట్ పాలసీ వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను.

Land acquisition cases ఎప్పటికి పూర్తి అవుతాయో తెలియకుండ ఉన్నది. ఎప్పటినుంచి ఆరయినా భూమి తీసుకుంటే అయిదారు సంవత్సరాలు

కేసెస్ పడి వుంటున్నవి. భూమి తీసుకొన్న వెంటనే అయిదారు మాసాల్లో కంపెన్సేషన్ యిచ్చేట్లు చూడాలి. ఆరేపు సంవత్సరాలకు వస్తే రైతులు బాధ పడుతున్నారు.

అడ్మినిస్ట్రేషన్ విషయంలో—డిస్ట్రిక్ట్ లెవెల్‌లో డ్యూయల్ పరిపాలన ఉన్నది. అదిపోవాలి. efficient గా అడ్మినిస్ట్రేషన్ నడపాలి. ప్రభుత్వ శాఖల్లో ఒక అప్లికేషన్ యిస్తే రసీదు యివ్వాలి. లేకపోతే ప్రభుత్వం చర్య తీసుకొంటుందో లేదో అనే అనుమానం వస్తోంది. అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్‌లోకూడ యిది చెప్పబడింది. తక్షణమే యిది అమలులోకి తేవాల్సిన అవసరం ఉన్నది.

ఈ బడ్జెటు ప్రసంగంలో 25వ పేజీలో యీ విధంగా చెప్పారు. "ఇదంతా జరుగుతున్నప్పటికి, ఈ చర్యలు వాటికవే సరిపోవు. అసలు విషయమేమిటంటే వృధా ఖర్చును ఉత్పత్తితో సంబంధం లేని ఖర్చును అరికట్టాలి. ఇక పథకాలను సరిగా యాపొందించి సత్వరం అమలు జరపాలి. అనుకున్న పథకాల ప్రకారం వీటి ఫలితాలు అనుభవంలోకి రావాలి. ప్రారంభ దశలో సరైన ఆలోచన లేక పోవటంవలన వివిధ రంగాలకు, ఉత్పత్తి కృషికి సరైన సమన్వయం లేక పోవటం వలన పథకాల్లో చాలభాగం అనుకున్న రీతిన ఫలితాల నివ్వలేదనే సంగతి గతములో ప్రణాళికల అనుభవంవల్ల తేలింది. రాష్ట్ర ప్రణాళికల పథకాలనేకం పరిశీలిస్తే కూడా ఇలానే తేలుతుకది."

ఇలాంటిది లేకుండ ప్రతి విషయంలో Coordination తో జాగ్రత్తగా పరిశీలించుకుంటే బాగా efficiency రావడానికి వీలుంటుంది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు అభివందనలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. నూధవరావు:—అధ్యక్షా, నిన్న ఉదయం నేను అసెంబ్లీకి వచ్చేటప్పటికి ఒక జాబు వచ్చియున్నది. బహుశా అది యిక్కడ లీడర్సుగా ఉండేవారందరికీ వచ్చియుంటుందని అనుకొంటున్నాను. అందులో యీ విధంగా వ్రాసి యున్నది. "ఇక్కడ ఉన్న ప్రతిపక్ష లీడర్సుగాని, లేక శాసన సభ్యులుగాని, గత ఆరు రోజులనుంచి శాసనసభ జరుగుతుంటే ధరలు—కందిపప్పు, ఉప్పు, పప్పు వగయిరాల జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నవంటే—ఏమి చేస్తున్నారు మీరందరు ?" అని దీనిలో వ్రాసి యున్నది. ఇక్కడనే యీ జాబును నేను receive చేశాను. ఇది అందరికీ వచ్చి యుంటుంది.

ఈ విషయం గురించి ఆలోచిస్తే పోయిన శాసనసభ జరిగినప్పటికి యిప్పటికీ ధరలు చాల పెరిగినవి. యింకా పెరుగుతున్నవి. ఈ ధరలు అరికట్టవలసిన గురుతర బాధ్యత అందరిమీద ఉన్నది. ప్రత్యేకించి ప్రభుత్వం మీద ఉన్నది. ఆ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పవలసినది గవర్నమెంటే అయినప్పటికీ ప్రతిపక్షనాయకులు గవర్నమెంటు ముందు ఉంచే దానికి వారు యీ జాబు వ్రాశారు. అది మీముందు ఉంచుతున్నాము. దానికోసం మీరేమి

చెపుతారో ఆలోచించి ప్రజానీకానికి చెప్పండి ప్రజానీకానికి సంబంధించిన నిత్యజీవితంలో దైనందిన అవసరాలు గురించి, ఇంతవరకు ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నారో చెప్పడానికి బడ్జెటులో ఏమీ ప్రొవిజన్ లేదు. ధరలు తగ్గించడానికి సబ్సిడీస్ పెట్టి గవర్నమెంటు ఎక్కువధరలకు కొని తక్కువధరలకు ప్రజానీకానికి అమ్మడానికి ఆలోచన ఉంటే చాల బాగుంటుందని ఆశిస్తున్నాను. ఇది కూడ ఆలోచించండి.

ప్రజలకు కావలసిన కూడు గుడ్డ యిచ్చినతరువాత గవర్నమెంటుకు సక్రమంగా సవ్యంగా నడిపేబాధ్యత వారిమీద ఉన్నది. కూడుగుడ్డకంటే ముఖ్యంగా law and order ను maintain చేయాల్సి ఉన్నదని ఎవరూ చెప్పనక్కరలేదు. ఈరోజు కడుబాధతో అధ్యక్షులవారిముందు చెబుతున్నాను. నిన్న పేపర్సులో చదివాను. హనుమాన్ చెంపుల్ ఓల్డ్ సిటీలో ఉన్నదన్నారు; దానికి night soil తో పునీతం చేశారని పేపరులో ఉన్నది. ఓల్డ్ సిటీలో జరిగేటటువంటి సంఘటనలు అసెంబ్లీముందు చాలాకాలంముందు తెచ్చియున్నారు. ఎవరు చేసినప్పటికీ దానిని అరికట్టవలసిన బాధ్యత law and order maintain చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. ఎవరూ దుర్భరంగా జీవితం నడపలేరు. కాబట్టి గవర్నమెంటు law and order maintain చేసితీరాలి. అది చేయలేకపోవడమనేది వారి దీనావస్థను తెలుపుతుంది. Law and order లేని గవర్నమెంటు ఉండేదానికన్నా ఉండకుండా ఉండడమేమేలు; ఇది కడుబాధతో చెబుతున్నాను, ఓల్డ్‌సిటీలోగాని, ఎక్కడాగాని చాలా పరిస్థితులుచూస్తే, దుర్భరముగా ఉన్నవి. Constitutional గా, ఎవరైనప్పటికిని rule of law కు కట్టుబడి ఉండాలి. దానికి భిన్నంగా నడిచినవారిని ప్రభుత్వం హతమార్చి తీరాలి అని రాజకీయ నీతిలో ప్రథమంగా, చాణక్యుడు చెప్పాడు. అది మనం ఆచరించలేక పోతున్నాము. ఇది ప్రధానంగా గమనించాల్సినటువంటి విషయం.

ఈ బడ్జెటు ఆర్థికస్థైమత కలిగించే బడ్జెటా, లేక ఆర్థికంగా, నైతికంగా దుర్భరమైనపరిస్థితికి తీసుకువెళ్లే బడ్జెటా, ఇందులో ఆర్థికస్థైమత ఉన్నదా, అనేది చూస్తే— acts of insolvency — insolvency కి తీసుకువెళ్లే బడ్జెటుగా ఉంది. గవర్నమెంటుకు — శాసించే అధికారం ఉన్నది కాబట్టి మెజారిటీ ఉన్నది కాబట్టి వారికి డబ్బులేదనుకుంటే పన్నుల భారం ఎక్కిస్తున్నారు. ఇదే ప్రజానీకంలో డబ్బు లేదంటే వారికి ప్రభుత్వం డబ్బుయిచ్చే ఆస్కారం ఉన్నదా? ఈరోజు ఎంతమంది వ్యక్తులు చనిపోతున్నారు? నిన్న వినాను—ఒక ఉద్యోగి ఉస్మానియాహాస్పిటల్ నుంచి యింటికివచ్చేటప్పటికి, ఎక్కడికో వెళ్లివచ్చేటప్పటికి, రిటైర్‌మెంటు చేశారనేసంగతి తెలియగానే heart failure అయి చచ్చిపోయాడన్నాలు. అధికారం ఉంది కాబట్టి, ప్రతిపక్షం వద్దు అంటున్నా యిక్కడ గెలుస్తున్నారు. శాసనాలు చేసేస్తున్నారు. తరువాత కోర్టుకువెళ్లితే అక్కడ అధికారం లేదు, శాసనసభ్యులు బాగా ఆలోచించిచేస్తే యీబాధ రాదు అంటు

న్నారు. కాబట్టి గవర్నమెంటు పరిపాలిస్తున్నారు. కాబట్టి ప్రజానీకానికి జవాబుచెపాల్సిన బాధ్యతఉన్నది. కాని అది దృష్టిలోఉంచుకొని ఆలోచించడం లేదని అనిపిస్తోంది.

ఈ Republic Forge విషయం ఉన్నది. దానిలో కొన్నిలక్షలు మన వారు కేపిటల్ పెట్టారన్నారు. పిడ్డపెద్దప్లాన్సు విషయమేగాక చిన్నవిషయాలు కూడ మంచిగా ఆలోచించి చేస్తుండాలి. కాని మధ్యలో నిలిపివేస్తుంటారు. ఈ Republic Forge లో డబ్బు పెట్టినప్పుడు బాగా ఆలోచించి చేయాలి. మనం దానినితీసుకున్నప్పుడు ఆమెషినరీని సవ్యంగా, సక్రమంగా వినియోగించితే అది ఉపయోగపడి అవసరమైన చిన్నచిన్న సామాగ్రి చేయగలుగుతాము.

యాటో యాన్సిలియిరి అనేది బెజవాడలోఉంది. దానిలోకొన్ని ప్రత్యేకమైన స్పేర్ పార్ట్స్ తయారుచేస్తారనేనమ్మకంతో పెట్టబడింది. అటువంటి యాటో యాన్సిలియరి అనేది సెల్లూరు లోనూ, అనంతపురంలోనూ. విశాఖపట్నంలోనూ పెడితే ప్రొడక్టివిటికి ఉపయోగపడతాయి. స్విజ్జర్లాండులో ఒకచోటనే వాచెస్ తయారుచేయరు కుటీరపరిశ్రమగా పార్ట్స్ అన్ని తయారుచేసి అవన్నీ ఒకచోటకు చేర్చి వాచెస్ తయారుచేస్తారు. అది దృష్టిలోపెట్టుకొని చేస్తే ఇక్కడ ఎలాటి యిబ్బంది ఉండదు. బాగుంటుంది కూడా. నిన్న కాల్ ఎటెన్షన్ సందర్భంలో 11 మంది ఇంజనీర్లకు ఉద్యోగాలు పోయాయని గగ్గోలు బయలు దేరింది. చిన్నచిన్న ఇండస్ట్రీస్ పెడితే అటువంటిబాధలు ఉండవు. అందువల్ల రిక్రూటుమెంటు అనే ప్రాబ్లిమ్ కూడా సాల్వ్ అవుతుంది. ఆహారపదార్థాల ధరలను అదుపులోనికి తిసుకురావాలని రెండు సంవత్సరాలక్రితం సివిల్ సప్లయిస్ వారు, ఫైనాన్స్‌వారు కలసి ఒక సెల్ ఏర్పాటుచేశారు. ఆ ప్రైసెస్ సెల్‌ను కేంద్రప్రభుత్వ ఆదేశంప్రకారం చేశారేమో. అది ఎక్కడ ఎలా పనిచేస్తున్నదో తెలియడంలేదు. దానిమీద ఖర్చుపెట్టేడబ్బు యేమవుతున్నదో తెలియడంలేదు. కేంద్రప్రభుత్వం సెస్ పెట్టమన్నది కాని ఏపని చేయాలనేది నిర్ణయించలేదు. ఈనాడు ప్రభుత్వం ధరలు నిర్ణయించిన తరువాత బ్లాక్ మార్కెట్ ధరలే మామూలు ధరలుగా చెలామణి అవుతున్నాయని ప్రభుత్వంగ్రహించాలి. ధరలు నిర్ణయించేంతవరకే మాపని, తరువాత మాకుసంబంధంలేదు అంటే ఎవరూ ఏమీ చెప్పలేరు. ధరలు నిర్ణయించిన తరువాత వాటిని అమలు జరపడం కూడా ప్రభుత్వాభ్యత. ధరలు పెరిగినప్పుడు అరికట్టడానికి తగిన చర్యలు తీసుకొని కన్‌స్యూమర్ కోపరేటివ్ సొసైటీలద్వారా ప్రజలకు అందించడం ప్రభుత్వాభ్యత అని గుర్తించాలి. తహసిల్దారు ప్రొక్యూర్‌మెంట్ జరుపుతారు. అందుకు ఆక్షేపణ లేదు. కాని రైతే 2, 3 మైళ్లు తీసుకొనివెళ్లి యివ్వాలిఅంటున్నారు. రైతు గవర్నమెంటు ఆధీనంలో వున్న తాలేదారా? వారిదగ్గర తీసుకొంటున్నప్పుడు వారిదగ్గరకువచ్చి వసూలుచేసుకోవాలి కాని వారినే తెచ్చి యివ్వాలి అనడం మంచిదికాదు. రెండవ యుద్ధకాలంలో ఇటువంటి కండిషన్సు ఇంపోజ్ చేయడం జరిగింది. ఆహారసమస్యను యుద్ధసమస్యగా చేశారేమో. కాని ఇది యుద్ధం మాదిరిగా కూడా లేదు. కుస్తీవలే ఉన్నది. సహకారం అనేది సంక్షేమ

రాజ్యానికి జీవకర్ర అని చెబుతారు. కోపరేటివ్ ఇన్స్టిట్యూషన్స్‌ను అదే కారణంతో పెట్టారు. వ్యక్తికి లాభం కాకుండా కొందరు వ్యక్తులు నియమ బద్ధంగా నడపాలనే ఉద్దేశంతో అది పెట్టారు. కాని ఆ సొసైటీలలో ఇవన్నీ జరుగుతున్నాయా అంటే, జరగడం లేదు. కోపరేటివ్ సొసైటీలలో డబ్బు వెచ్చించడం జరుగుతున్నది కాని ఆ డబ్బును ప్రజలకు గానివ్వరు. రాకూడదనే ప్రభుత్వ అభిప్రాయం కూడా. కాకినాడలో ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీ ఉంది. అక్కడ షాక్‌లివర్ ఆయిల్ తయారుచేస్తారు. కాని అది ప్రజలకు రాదు. మధ్యలో ఏజన్సీ వుంటుంది. మధ్య ఏజన్సీ లేకుండా డైరెక్టుగా హాస్పిటల్స్‌కు, రోగులకు ఎందుకు అందజేయరో అర్థం కాదు. ఇక సప్లయి విషయం చూస్తే ఎక్కువపంట పండిన చోటునుండి తక్కువ పండిన చోటుకు దిగుమతి చేస్తారా అంటే అది కన్పించడం లేదు. నెల్లూరులో ఎరి బాగా పండుతుందంటారు. బియ్యం బాగా వుంటాయంటారు అక్కడికి వెస్ట్ గోదావరి నుంచి పుచ్చిపోయిన బియ్యం సప్లయిచేస్తున్నారు. ఏ స్పిరిట్‌తో, ఏ ప్రిన్సిపల్‌తో కోపరేటివ్ ఇన్స్టిట్యూషన్సును ఏర్పాటు చేస్తున్నారో ఆచరణలో ఆ ప్రకారం జరగడం లేదు. గ్రూపింగు సిస్టం వల్లనే చెయలేక పోతున్నారు. అక్కడ వుండే డైరెక్టర్సును ఎవరిని వుంచాలి, ఎవరిని దించాలి, అనే ఉద్దేశాలతోనే ఆ ఇన్స్టిట్యూషన్సు చెడిపోతున్నాయి.

మధ్యనిషేధం అమలులో పెట్టారు. పెట్టవచ్చుకాని కట్టుదిట్టంగా అమలు చేయాలి కదా? ఏదో ఊహాగానం చేస్తూ అందులో లాభనష్టాలు ఏమిటి, అమలు చేయగలమా లేదా అనే ఆలోచనే లేకుండా చేశారు. ఆ కాలంలో వున్న జీవనవ్యవస్థలో, బ్రిటిష్ సామ్రాజ్యంలో ఆ అధినేతలు దౌర్జన్యం చేసే రోజుల్లో అది పెట్టారు. పెట్టినవారు ప్రజలలో ఎడ్యుకేట్ చేశారా అంటే లేదు ఏ సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ లైఫ్ వున్నా. ఏ రష్యన్ లైఫ్ వున్నా ఇంకా హిందూ సాంప్రదాయ సిద్ధంగానే జీవితాలు నడుస్తున్నాయి. ఈ విధంగా నడిచే పద్ధతి ఎంతకాలం వుంటుందో, ఒక్క రామలింగారు అయితేనేమి, ఒక తిలక్, ఒక గాంధి అటువంటి ఆదర్శప్రాయమైన జీవితాల నడపగల్గిన వ్యక్తులు వున్నారు. ఈనాడు అని చెప్పగల్గితే ఈరాజ్యం ఇట్లా వుండదనిపిస్తుంది. 1937 వ సంవత్సరంలో రాజాజీ కాబినెట్ నిర్మాణంచేసినప్పుడు మోడల్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ది గవర్నమెంట్ అని చెప్పి ఆదర్శప్రాయమైన పని చేశారు. ఆ రోజు రాజాజీ వడిపిన పాలన అందరకూ తెలుసు. 1947 వ సంవత్సరంలో ఒమండూరి రామస్వామి రెడ్డిగారువుండే కాలంలోకూడా పరిపాలన ఆదర్శప్రాయంగాపుంది. 1967 కు వచ్చేటప్పటికి ఎట్లా అయిపోయింది అనేది మనం చూస్తూనే ఉన్నాము. మేము కోరేది ఏమిటంటే 1967 సంవత్సరంలోనైనా ఆదర్శప్రాయంగా జీవితం నడపాలి. కేవలం ఊహాగానంగా కాకుండా రాజకీయ జీవితం నిజంగా నైతికంగా, ఏదైతే ప్రజలకు ఉపయోగపడుతుందో, ప్రజానీకాన్ని మనస్సులో ఉంచుకొని చేయాలి అనేది ఆలోచించాలి. ఆలోచించినట్లయితే ఈరోజు ఒకమాట చెప్పుడి.

ప్రజలమీద పన్నులు వేస్తున్నాము. పన్నుల భారం పెరుగుతున్నది. దానికి గవర్నమెంటువారుగాని, రెవెన్యూ మంత్రిగారుగాని—మాదగ్గర డబ్బు ఉంటేగదా మేము ప్రజలను పాలించేది. డబ్బు లేకపోతే ప్రజలను మేము ఏమి పాలిస్తాము అని అడుగుతున్నారు. పన్నులు వేసినతరువాత ఆ పన్నులు కట్టే డబ్బు ప్రజలదగ్గర వసూలు చేసుకొనేదే లేకపోతే ఏమి అవుతుందిగదా అని నేను అంటున్నాను. ఇది ఆలోచిస్తున్నారా? ఇది ఆలోచించడంలేదు. Tuition fees యితర్రాష్ట్రాలు మిగతావన్నీకూడా మనవాళ్లు పెంచుతున్నారు. ఇలా పెంచేటటువంటి పద్ధతులలో ఎంతకాలం పెంచుతారు? ఎంతకాలం దానిని ఆలోచిస్తారు? Productive centres అనేవి ఎంతకాలం చేకూర్చరో, productive centres నుంచి ఏమాత్రం production తీయరో అంతకాలం ప్రభుత్వం ఏమీ చేయలేదు. Industrial Estates మీద ప్రభుత్వం ఎంతో డబ్బు పెచ్చించారు. నాగార్జునసాగర్ అని పెద్ద ప్రాజెక్టులు వేశారు ఎంతో డబ్బు ఖర్చు పెట్టారు. ఒక్క నయాపైసా ఎత్తు లాభం చూపించగలిగినట్లయితే యింత బాధే ఉండేది కాదు. అది ఆచరించడం లేదు. ఈ సంవత్సరం పన్నులు పెచ్చించారు. పై సంవత్సరం ఏమి చేస్తారని అడుగుతున్నాను. ఇవన్నీ ఆలోచించవలసిన బాధ్యత మనమీద ఉన్నది Official delays చాలా జరుగుతున్నాయి. వకీలు వృత్తిలో ఉన్నందువల్ల నేను చెప్పగలుగుతున్నాను. ఒక కాగితాన్ని registered post లో office కు పంపిస్తాము. తరువాత representation చేస్తాము. వేసిన కాగితం మళ్ళీ కనబడదు. వేసిన కాగితం రాకపోతే ఎంతకాలం ఉంటుంది. ఈ official delays, కాగితాలు రాకుండా పోకుండా ఎంతకాలమైతే ఉంటుందో అంతకాలము safety లేదు. లాభం రానీ నష్టం రానీ ఒక ఉత్తరువు తొందరగా వేసినట్లయితే అది మంచిదేమో ననిపిస్తుంది. పరిస్థితులన్నీ చాలా మారుతున్నాయి. Second line of defence అని ఏదో మనవాళ్ళు budget లో చూపించినారు. చూపించినటువంటివన్నీ, మామూలుగా పెద్ద పెద్ద ప్రాజెక్టులు వేసినప్రకారం కాకుండా అధమపక్షం దీనినైనా బలపరచి బలవంతంగా దానిని చేసినట్లయితే ఈరోజు చైనా, పాకిస్తాన్‌వల్ల వచ్చిన భారం తగ్గుతుందేమోననిపిస్తున్నది. అయితే Central Government లో గాని మనకు గాని చైనావారి భారం ఒంటికి అంతగా పట్టించుకున్నట్లు లేదేమోననిపిస్తున్నది. ఆటంబాంబులు తయారు చేయడంలేదు, ఏమి లేదు. సన్యాసం పుచ్చుకుంటాము మేము, సన్యాసం అయిన తరువాత రెండు చెంపలు చూపించి గమ్మున ఉంటాము అనే దృష్టితో వాళ్లు ఉంటున్నారు, (interruption) అస్త్రసన్యాసం. ఆటంబాంబు తయారు చేయము అంటే ఏమిటి? అన్నిటికన్న ముఖ్యమైనది—Charges in England అని ఒక item తయారుచేసి ఉన్నది. Page 55 లో Charges in England అంటే మనం ఈరోజుకుకూడ budget బ్రిటిష్ పద్ధతిలోనే జరిగిపోతుంది మేమో వినిపిస్తున్నది. లేకపోతే Charges in England అనే పదం ఎందుకు వస్తుంది? మనం Sun shades తయారు చేసినట్లు ఆ కాలంలో budgets ఒక మూసలోపోసి పెట్టారు. ఆ మూసలో పెట్టినటువంటి figures ఒకటి రెండు ఆ ప్రక్క ఈ ప్రక్క తీసివేస్తే మొత్తం budgets అయిపోతుంది. ఈ budget orders కూడ, ఫుటరులో ఫది ప్రకారంగా వచ్చినది, ఏమి వచ్చినదని అడిగితే చెప్పలేరు అని

ఈ Charges in England అనే పదమునుబట్టి నా అభిప్రాయము. కాబట్టి యిటువంటి పాత పద్ధతిలో కాకుండా సమాజ జీవనాన్ని organic growth of Samaj అనే దృష్టితో ఎవరైతే ఎంతకాలమైతే నడపకుండా పోతారో అంతకాలం గవర్నమెంటును సక్రమంగా సవ్యంగా నడపడానికే వీలు లేదేమోనని పిస్తుంది. నాగిరెడ్డిగారు చెప్పినది కొంతవరకు తథ్యం అనుకంటాను. రామరాజ్యం అన్నారు, రామరాజ్యానికి ఏదైతే అవసరమైన పద్ధతులు ఉన్నాయో ఆ పద్ధతులన్నీ సవ్యంగా సక్రమంగా సంపాదించి ఆచరించే శక్తి ఉన్నట్లయితే రామరాజ్యం అనండి. లేదా Socialistic pattern of life అన్నారా? దానికి ఏ చైనానో రష్యానో తీసుకవస్తాను అన్నారా దానికి సమన్వయంగా, మనవారు బూట్లు సూట్లు మార్చినట్లు మనస్సుకూడ మార్చుకొన్నట్లయితే బాగా ఉంటుంది రెండూ బాగంటాయి. అది యిది కాకుండా సంకరంగా ఏర్పడిన పద్ధతులవల్ల ఈరోజు మన సమాజం ముందుకు పురోగమించడానికి వీలులేకుండా పోతోంది అనుకుంటాను. లేకపోతే ఒక నిర్ధారణమైన నిశ్చితమైన విశుద్ధమైనటువంటిది ఏదైన ఒకటే. ఒక పక్షంగాని, మార్గంగాని చూస్తున్నామా అంటే చూడడంలేదు అనిపిస్తుంది. నిన్న జాబు చూచినట్లయితే నేను ఒకటేమాట అనుకుంటున్నాను. ప్రజలు మనను గురించి ఏమి అనుకుంటున్నారు అనికూడ ఆలోచించకుండా మన జీవితాలు నడచి పోతున్నాయనే బాధ కలుగుతుంది. దయయుంచి మనం యిప్పుడు ఆదర్శ ప్రాయంగా ఉండి ప్రజలను సులభసాధ్యంగా పరిపాలించగలిగితేనే మనకు గొప్పతనం ఉంటుంది. నమస్కారము.

Mr. Deputy Speaker :— I have to announce to the House that at the request of Leaders of groups the time-limit for the receipt of cut motions has been extended upto 3 P.M. tomorrow (30-6-67) as a special case

(శ్రీ) ఎ. సూర్యనారాయణరావు (నందిగామ): —అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన 1967-68 సంవత్సరపు budget ను నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తూ ఉన్నాను. 10 రూపాయల లోపు శిస్తు చెల్లించే రైతులకు శిస్తు మాఫీ చేసే విషయము చాలా సంతోషకరమైనది. దాదాపు 40 లక్షల పట్టాదారులకు కలిగిస్తున్న సౌకర్యం యిది. చాల సంతోషకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రానికి ఉన్న ఆర్థిక వనరులదృష్ట్యా, యిందులో సుప్రీంకోర్టు తీర్పుద్వారా రద్దుకాబడిన భూమిశిస్తు విధానాన్నికూడ మార్చి తిరిగి యింకోరూపంలో అసెంబ్లీముందుకు తీసుకువచ్చారు. అది సమర్థనీయంగానే నేను భావిస్తున్నాను. ఎందుకంటె-పన్నులు కావాలి. పన్నులు ఉన్నప్పుడే ప్రభుత్వానికి స్థోమతు పర్చడి తగినటువంటి కార్యక్రమాలుజరపడానికి అవకాశం ఉంటుంది. అయితే అది న్యాయమైనదా, అన్యాయమైనదా అనే విషయంలో—ఈనాడు అసెంబ్లీకి తీసుకువచ్చిన అదనపు శిస్తు తగినంత న్యాయంగానే ఉన్నదని నేను భావిస్తున్నాను. లోగడ వసూలుచేసేదానికంటే యిది తక్కువగా ఉన్నదని నేను భావిస్తున్నాను. ఏదైనా సరే పన్నులు కావాలి. పన్నులు ఉంటేనే ప్రభుత్వం ముందుకు అడుగువేయడానికి అవకాశం ఉంటుంది.

కాబట్టి అది సహజంగానే నేను భావిస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒకటి ఉన్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 1955 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఇప్పుడు 1967 సంవత్సరంలో పడ్డాము. ఆ ప్రాజెక్టును ఈ రోజు వరకుకూడ ఉపయోగించుకోలేనటువంటి దుస్థితిలో ఉన్నాము అంటే చాలా విచారకరమైన విషయం. ఈ దేశంలో ఈ నాడు ఉన్న ఆహారకొరతవల్ల ఇతర దేశాలలో ప్రతి సంవత్సరం కోటి టన్నులు తక్కువలేకుండా తీసుకువచ్చి అధిక వ్యయాన్ని చేసి ప్రజలకు అందించుకొనేటటువంటి బరువు బాధ్యతలు ఈ పక్షాన్నికి ఎక్కువ ఉన్నాయి. ఇట్లాంటి బరువు బాధ్యతలు ఉన్నటువంటి పరిస్థితిలో కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టు అవసరాన్ని గుర్తించకుండా దీనిని ఎందుకు అలక్ష్యం చేస్తున్నదో అర్థంకాకుండా ఉన్నది. ఎప్పుడో తయారై ఎప్పుడో దీని ఫలితాలను పొందవలసిన స్కీము యిది. ఈ ఫలితాన్ని యింత వరకు పొందలేకపోవడము దురదృష్టకరము. సంవత్సరానికి కనీసం 20 లక్షల టన్నుల ధాన్యం అదనంగా పండించుకొనే అవకాశం ఉన్న ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకపోవడము, శీతకన్ను వేసి తగిన నిధులు సమకూర్చి మనకు ప్రోత్సాహం యిచ్చి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొనే సౌకర్యం కలిగించుకోలేకపోవడం దురదృష్టకరమని భావిస్తున్నాను. అంతేకాదు. ఈ ఒక్క కాలువలో యిప్పటికి 12 సంవత్సరాలబట్టి చేసిన పని ఎంతో మందంగా ఉన్నది. హైదరాబాద్—విజయవాడ రోడ్డుమీద మునగాలదగ్గర రోడ్డు cross చేసే కాలవ పని చేయడానికి 5 సంవత్సరాలు పట్టింది. అట్లాగే పనిసాగేటట్లయితే మొత్తం నాగార్జునసాగర్ పనులన్నీ యింకా ఎన్ని సంవత్సరాలు పడతాయో, ఎప్పటికి దాని ఫలితం వస్తుందో ఊహించుకోలేని స్థితిలో ఉన్నాము. కాబట్టి ప్రభుత్వం కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సత్వరంగా దానిని అమలుపరచవలెనని కోరుతున్నాను. నాగార్జునసాగర్ ఆయకట్టు development క్రింద కొన్ని కోట్ల రూపాయలు రోడ్లకోసం రహదారి సౌకర్యంకోసమని ఏర్పాటుచేయబడిఉన్నాయి. ఈ కాలవలు పూర్తి అయి, ఈ పనులు పూర్తి అయి ఆ రోడ్లు వేయాలంటే తరువాత సాధ్యమయ్యేదికాదు. అంద వలన ఆ కాలవలయొక్క alignment ను బట్టి ఎక్కడెక్కడ బ్రిడ్జిలు వేసుకోవలెనో అని యిప్పుడే ఈ రోడ్లు ఫారమ్‌చేసుకోవడమో చేసుకుంటే ఆ తరువాత వారు బ్రిడ్జిలు వేసుకోడానికి అవకాశం ఉంటుంది. కాలవలు త్రవ్విన తరువాత బ్రిడ్జిలు వేసుకోవాలంటే కష్టంగా ఉంటుంది. కాబట్టి ఈ కాలవలు అమలులోకి వచ్చేలోపలనే ఆయకట్టు development క్రింద రోడ్లు formation చేయవలెనని నేను కోరుతున్నాను. మన రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడివున్న విషయం మనందరికీ తెలుసు. పారిశ్రామికంగా వెనుకబడివున్నంతవరకు ఆర్థికంగాకూడ వెనుకబడివుంటుందనేది కూడ మనకు తెలిసినదే. అన్ని రాష్ట్రాలలోను పారిశ్రామికంగా మనం వెనుకబడివున్నాము. పారిశ్రామికంగా ముందుకుపోయే మార్గాలు మన రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఆలోచించి, కేంద్రంద్వారా పొందవలసిన సహాయం పొంది పారిశ్రామికాభివృద్ధి సాధించనినాడు ఆర్థిక సౌష్ఠవం జరగదని, ఆర్థికంగా బల

హీనత వస్తుందని, అందువల్ల దీనిని గురించి ఎక్కువగా శ్రద్ధతీసుకొని ఆలోచించాలని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రములో నూటికి 80 మంది పల్లెలు గ్రామీణ ప్రాంతములో వుంటున్నారు. పట్టణ ప్రాంతాలకు వున్న సౌకర్యాలు, అవకాశాలు, వారి విషయాలు పరిశుత్వదృష్టికి తీసుకురావడానికున్న అవకాశాలు గ్రామీణ ప్రాంతములలో వున్న నూటికి 80 మంది ప్రజలకు లేవు. గ్రామీణ ప్రాంతాలవారి విషయాలుకూడ పరిశుత్వదృష్టికి తరచుగా రావడంలేదు. ముందుగా 80 వర్సంటుగా వున్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కావాలి. విద్యుచ్ఛక్తి సప్లయి పల్లెలు మామూలు గ్రామానికి అందినప్పుడే మనం అభివృద్ధి అవుతాము. కాబట్టి, విద్యుచ్ఛక్తి సత్వరంగా గ్రామీణప్రాంతాలకి అందజేయాలని కోరుతున్నాను. దేశంలో పల్లెలదీ జాతీయంచేయాలనే జాతీయ జాడ్యం ఒకటి వచ్చింది. వారు ఫాన్సీకి అట్లా అంటున్నారో ఎందుకు అంటున్నారో నాకు అర్థంకావడంలేదు. జాతీయంచేసిన ఏ రంగాలలో ఇప్పటికి లాభం కలిగిందో, పల్లెలకుగాని, పరిశుత్వానికిగాని ఏ విధంగా లాభం కలిగిందో తెలియదు. లాభం లేకుండా పల్లెలదీ జాతీయంచేసుకుంటూపోతూవుంటే పరిపాలనాపటుత్వం లేకపోతే ఎక్కడకు పోతామో తెలియదు. ముందు జాతీయం చేసినవాటిని సక్రమంగా పటుత్వంగా నడిపితే, ఆ తరువాత రెండవది జాతీయంచేయాలి కాని ఏమీ లేకుండా జాతీయం చేసినందువల్లకూడ ప్రయోజనంలేదు. మొత్తంమీద సమీకరణ జరుగుతుంది, ఒక్కొక్కసారి స్తంభనకూడ జరుగుతుంది. దానివల్ల వచ్చే జాతీయప్రభావంకూడ గుర్తించవలసివుంటుంది. జాతీయ ప్రభావాన్ని గుర్తించి అవసరమా, అనవసరమా అనేది ఆలోచించి, కష్టనష్టాలు విచారించుకొనిమాత్రం జాతీయం చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

Srimati J. Eswaribai : Mr. Speaker, Sir, the budget presented before the Hon'ble House shows an overall deficit of Rs. 16.39 crores. The revenue deficit alone is estimated at Rs. 12.76 crores. The capital outlay of the Annual plan for 1967-68 has been reduced by nearly Rs. 9 crores from that of the 1966-67 plan.

Now, it is two years since the end of the Third Five-Year Plan. Yet the Fourth Five-Year Plan has not been finalized. To say that the Fourth Five-Year Plan envisages an investment of Rs. 522 crores is meaningless and misleading. The very fact that the Fourth Five-Year Plan is not only for Andhra Pradesh but for the entire country has not been realized. The All-India Plan is dependent on the foreign aid the country receives and so far the foreign aid has not yet been guaranteed and finalized. So, to that extent our plan budget is dependent upon the finalization of the All-India Plan. And the finalization of the Fourth Five-Year Plan should take into consideration the economic conditions in the country as a whole.

The Central assistance we get for the Fourth Five-Year Plan is reduced by about Rs. 4 crores. The Plan expenditure for 1966-67 was Rs. 94 crores. Now the Plan for 1967-68 is being finalized at Rs. 74.87 crores. The difference between 1966-67 Plan and the present plan is about Rs. 20 crores. This gap does not show the requirement of the spill-over or continuing schemes of the previous

plan which alone are estimated at Rs. 100 crores. This means we are short of about Rs. 120 crores for fulfilling the previous schemes. It is a tragedy that we are envisaging a Plan for 1967-68 without fulfilling the schemes taken up during the Third Five-Year Plan.

It is better that the annual plan for 1967-68 is scrapped and all funds diverted for fulfilling all the schemes under the previous plan. Otherwise it is a great economic and financial loss to the State. Keeping the previous schemes and thinking of taking up new schemes under the new annual plan is bad economics and faulty planning. It is better that all the money is spent on the Nagarjunasagar project and it is completed, so that it begins to yield benefits in the shape of more production and bring more land under cultivation. It is already more than ten years since the project is started and yet it has not produced a blade of grass. It seems to be always under completion. The Government envisaged that by June 1966 they will bring 6 lakhs of acres of land under cultivation. But the actual result is that they could bring only 15,000 acres under cultivation. This is a clear indication that our economic plan is not satisfactory.

Pochampad project is in the same position and may be even far worse than the Nagarjunasagar project. It looks as though one of the major defects in the construction of these projects is the leakage and diversion of materials for construction purposes, particularly cement and iron. The estimates of the project are growing and inflated due to various reasons whih I would not like to touch here. Hence, there should be strictest vigilance on the actual supply of raw meterials to the projects.

Even in the matter of power our State is in a bad position. The per capita consumption is the lowest. Our installed capacity is 402 megawatts and the annul generation may be about 259 megawatts. It is envisaged that by 1971 the power demand of the State may be 944 megawatts which we cannot achieve without raising the installed capacity to about 1227 megawatts.

We have been always very short of industrial production. We have been so in every direction of planning and in every field of production. A thorough probe in this should be instituted by the Government. Otherwise our production will always be behind the plan targets and thus there will be a heavy economic drain on our State financial resources.

The State Road Transport Cosporation with an investment of about Rs. 15.0 crores could earn only a net profit of about Rs. 15.0 lakhs. This is a very poor show. The entire administration should be streamlined and throughly overhauled. A High LevelCommittee or Commission should be instituted by the Government to go into all aspects of its administration.

The food situation in the State is very bad. Inspite of the State being surplus in the matter of production of rice, the quantity being given to the consumers in rationed areas is much reduced; even the quality of rice supplied is also of poor variety.

What is happening to our good rice and where is it going? Is it beirg supplied to other deficit States at higher prices by not supplying the same to the local population? Coarse rice is not being supplied in the rationed area to the poor pepole and they rea made to purchase compulsorily the so-called fine rice, B. T. at an exhorbitant price of 0.75 P. per K. G. What is happening to fine rice from Telangana? Most of it is being smuggled into the neighbouring States of Madras and Mysore. Vigilance should be increased on the entire order of the State as suggested by me during the debate on the interim budget. Telangana rice should be supplied to the consumers in Telangana since they are accustomed to eat the same. Government should establish its own rice mills for husking and polishing the same: otherwise, all millers in the name of milling the rice and directly procuring paddy from the farmers are said to be blackmarketing the same and are also smuggling to other States. They are also creating artificial scarcity of bran by exporting it to the other States and black-marketing the same by hoarding it. Government should prepare a plan for taking over all private mills into their hands and also installing new ones. Further,the Government should withdraw its restrictions on the entire district movement of rice in the State. Government should transact the foodgrain trade through its own Civil Supply Department rather than through the Food Corporation of India which is a white elephant in the grain trade in the country.

The Budget is envisaged to keep down prices of essential commodities like pulses, edible oil, chillies, tamarind, etc. at the State level. It will be a great day in the State if the the prices of all essential commodities are controlled and pegged which will be a boon to the lower and middle class people, as this swallows half the family budget of every middle class consumer. The proof of the pudding is in its eating.

Both education and social service have been given a bad treatment in the budget. While there is pressing demand for expansion of educational activity and increase in seats in the medical and engineering colleges, Governmet seems to be ignoring this aspect. In the field of social service and assistance to Telangana scheduled castes, the attitude of the Government is more conservative. During the III Plan period Rs. 46.65 lakhs was spent in Telangana as against Rs. 103.89 lakhs in Andhra, whereas the population of Harijans is 21 lakhs in Telangana and 28 lakhs in Andhra. There is thus need to allocate more funds to the backward region of Telangana in Andhra Pradesh. The same treatment is meted out to backward classes.

However, in conclussion let me state that in the budget presented to this House a tendency to underestimate the revenue is evident so that further taxation may be resorted to. Let the Government think in terms of mounting administrative and other unproductive expenditure and putan end to it.

Thank you.

